11th వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 22 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా బుధవారం 3 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 22 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, WED 3 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# కేంద్ర మంత్రులతో భేటీ






- ఢిల్లీకి చేరుకున్న ఏపీ మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత
- పార్లమెంటులో టీడీపీ ఎంపీలతో మంత్రుల భేటీ
- కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్‌తో సమావేశాలు
- మొంథా తుపాను నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక అందజేత
- తుపాను సహాయ, పునరావాస కార్యక్రమాలకు కేంద్ర నిధులు కోరనున్న ఏపీ

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత ఢిల్లీలో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలో 'మొంథా' తుపాను సృష్టించిన నష్టంపై కేంద్రానికి నివేదిక సమర్పించి, సహాయం కోరడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా వారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో సమావేశం కానున్నారు. మంగళవారం పార్లమెంటుకు చేరుకున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్, హోంమంత్రి అనితలకు టీడీపీ ఎంపీలు సాదర స్వాగతం పలికారు. అనంతరం పార్లమెంటులోని టీడీపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో తమ పార్టీ ఎంపీలతో మంత్రులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు.
ఈ భేటీల అనంతరం మంత్రులు లోకేశ్, అనిత కేంద్ర మంత్రులతో సమావేశం కానున్నారు. మొంథా తుపాను
కారణంగా రాష్ట్రంలో జరిగిన నష్టంపై రూపొందించిన సమగ్ర నివేదికను వారికి అందజేయనున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని వారు కోరనున్నారు. రాష్ట్రానికి అవసరమైన నిధులపై కేంద్ర మంత్రులతో కూలంకషంగా చర్చించనున్నారు.

## బంగాళాఖాతంలో భూకంపం



- రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైన తీవ్రత
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని వెల్లడి
- గత నెలలో హిందూ మహాసముద్రంలోనూ భూప్రకంపనలు

**పెన్ పవర్ డెస్క్:**బంగాళాఖాతంలో ఉదయం భూమి స్వల్పంగా కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించింది. ఉదయం సుమారు 7:26 గంటల సమయంలో, సముద్ర గర్భంలో 35 కిలోమీటర్ల లోతున ఈ భూకంపం సంభవించినట్లు అధికారులు గుర్తించారు. ఈ భూప్రకంపనల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని ఎన్‌సీఎస్ తన ఎక్స్

వివరాలు 2లో..

## జగన్ ఐదేళ్ల పాలనలో విమానయాన ఖర్చులు... రూ.222 కోట్లు!



- గగన విహారానికి జగన్ సర్కార్ భారీ వ్యయం
- కోవిడ్ లాక్‌డౌన్‌లోనూ భారీగా కొనసాగిన వ్యయం
- హెలికాప్టర్ చార్జీల కోసమే రూ.87 కోట్ల చెల్లింపు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో విమాన ప్రయాణాల కోసం పెట్టిన ఖర్చు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్

వివరాలు 2లో..


## ఇండిగోకు జీఎస్టీ షాక్.. రూ. 117 కోట్ల భారీ జరిమానా



- ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు భారీ జరిమానా
- రూ. 117.52 కోట్లు చెల్లించాలని జీఎస్టీ శాఖ ఆదేశం
- ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణలు
- ఈ ఆదేశాలను కోర్టులో సవాలు చేస్తామన్న కంపెనీ

వివరాలు 2లో..

## పార్టీ బలోపేతమే లక్ష్యం.. టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి



- మంగళగిరిలో టీడీపీ ఎంపీపీల రెండ్రోజుల శిక్షణ విజయవంతం
- సూపర్ సిక్స్, సోషల్ మీడియా వినియోగంపై నేతలకు అవగాహన
- సోమిరెడ్డి, కూన రవికుమార్ తదితర సీనియర్ నేతల శిక్షణ
- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంపై ప్రత్యేక సెషన్

**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసే ల క్ష్యంతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిం చిన ఎంపీపీల శిక్షణా తరగతులు మంగళవారం విజయవం తంగా ముగిశాయి. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యం లో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. శిక్షణలో భాగంగా

వివరాలు 2లో..

## ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు..! నెల రోజుల ఉత్కంఠకు తెర

- ఇమ్రాన్ ఖాన్ మృతి చెందారన్న వదంతులకు తెర
- రావల్పిండి జైల్లో సోదరి ఉజ్మా ఖాన్‌తో ఇమ్రాన్ భేటీకి అనుమతి
- 25 రోజులుగా కనిపించకపోవడంతో పెరిగిన అనుమానాలు
- ఆయన జనాదరణకు భయపడే ప్రభుత్వం ఒంటరిని చేసిందని పార్టీ ఆరోపణ

**పెన్ పవర్ డెస్క్:**పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం, ఉనికిపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఇమ్రాన్‌తో రావల్పిండిలోని అదియాలా జైల్లో భేటీ అయ్యేందుకు ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖాన్‌తో అనుమతి లభించింది. దీంతో ఆయన జైల్లోనే మరణిం చారంటూ గత కొన్ని రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడింది. గత 25 రోజులుగా ఇమ్రాన్ ఖాన్

వివరాలు 2లో..



## మేమిద్దరం అన్నదమ్ముల్లాంటి వాళ్లం

- డీకే శివకుమార్ ఇంట్లో సీఎం సిద్ధరామయ్య అల్పాహార విందు భేటీ
- తామిద్దరం కలిసే ఉన్నామని స్పష్టం చేసిన ఇరువురు నేతలు
- సీఎం మార్పుపై అధిష్ఠానం, రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని వెల్లడి
- అసెంబ్లీ సమావేశాలు, బీజేపీ వ్యూహాలపై చర్చించినట్లు ప్రకటన



**పెన్ పవర్ డెస్క్:**కర్ణాటక రాజకీయాల్లో ఆసక్తి రేపిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అల్పాహార విందు భేటీ ఇవాళ ఉదయం ముగిసింది. బెంగళూరులోని

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ తలతిక్క మాటలు మానుకోవాలి

- కోనసీమ పచ్చదనాన్ని చూసే ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ వచ్చిందేమోనన్న పవన్
- పవన్ వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని ఆగ్రహం
- వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే తెలంగాణలో ఇబ్బందులు తప్పవని హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తీవ్రంగా స్పందించారు. రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్న 'తలతిక్క మాటలు' వెంటనే మానుకోవాలని, లేకపోతే తెలంగాణలో భవిష్యత్తులో

వివరాలు 2లో..



## నాడు విధ్వంసం.. నేడు ప్రగతి పథం



- గత ఐదేళ్లలో సాగునీటి రంగాన్ని జగన్ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శ
- 2027 జులై నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యమన్న మంత్రి
- ఏడాదిలో హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమకు నీరందిస్తామన్న నిమ్మల
- కృష్ణా జలాల వివాదానికి జగన్ అసమర్థతే ప్రధాన కారణమని మండిపాటు
- దెబ్బతిన్న ప్రాజెక్టుల మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడి

వివరాలు 2లో..

## నెల్లూరు మేయర్ పై అవిశ్వాసం... 18న ఓటింగ్!

- నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానం
- టీడీపీకి మద్దతుగా నిలిచిన 42 మంది కార్పొరేటర్లు
- వైసీపీ నుంచి టీడీపీలోకి మారిన 40 మందికి పైగా సభ్యులు




**పెన్ పవర్ డెస్క్:**నెల్లూరు నగర మేయర్ పొ ట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీ ర్మానానికి ముహూర్తం ఖరారైం ది. డిసెంబర్ 18న అవిశ్వా సంపై ఓటింగ్ నిర్వహిం చనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్‌లోని మెజారిటీ సభ్యులు

వివరాలు 2లో..

## అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్.. భూసేకరణకు ఉత్తర్వులు జారీ

- ఏడు గ్రామాల్లో 16,666 ఎకరాల సమీకరణకు ఉత్తర్వులు జారీ
- అమరావతి, తుళ్లూరు మండలాల పరిధిలో భూముల సేకరణ
- ప్రక్రియ వేగవంతం చేయాలని సీఆర్‌డీఏకు ప్రభుత్వ ఆదేశం



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. రెండో విడత భూ సమీకరణకు (ల్యాండ్ పూలింగ్) రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఏడు గ్రామాల్లో భూములను సమీకరించేందుకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రక్రియను చేపట్టాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ఆదేశిస్తూ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఏపీ పాలిటిక్స్‌లో ఫేడ్ లీడర్స్: ఫ్యూచర్ లేనట్టేనా ..!

గత ఎన్నికల తర్వాత.. పలువురు పార్టీలు మారారు. అయితే.. కొందరు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కించుకున్నారు. చాలా మంది మౌనంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో అసలు వారి ఫ్యూచర్ ఏంటి? భవిష్యత్తులో ఏమైనా పుంజుకుంటారా? అనేది ప్రశ్న. అయితే.. ఇప్పుడున్న పరిస్థితిలో ఆ అవకాశం వారికి దక్కడం లేదు. క్షేత్రస్థాయిలో వారు బయటకు రావడం లేదు. వచ్చినా.. గెలిచిన వారు వారిని పట్టించుకో వడం లేదు. దీంతో జంపింగుల ఫ్యూచర్ ప్రశ్నగా మారింది.వాస్తవానికి జంప్ అయిన నాయకుల్లో చాలా మంది బలమైన నేతలు ఉన్నారు. మోపిదేవి వెంకటరమణ, బాలినేని శ్రీనివాసరెడ్డి, జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణ్ చక్రవర్తి సహా అనేక మంది నేతలకు గతంలో ప్రజల్లో మంచి ఇమేజ్ ఉంది. అయితే.. పార్టీ మారిన తర్వాత.. వారి హవా పెద్దగా కనిపించడం లేదు. ఒకప్పుడు అధికారంతో సంబంధం లేకపోయినా.. ప్రజల మధ్యకు వచ్చిన వారు ఇటీవల కాలంలో ప్రజల మధ్యకు కూడా రాలేక పోతున్నారు.కారణాలు ఏవైనా ప్రజలను కూడా కలుసుకోలేక పోతున్నారన్నది వాస్తవం. కానీ, వారు మాత్రం తాము ఎప్పుడు ప్రజల మధ్యకు వచ్చినా.. తమ హవా పెరుగుతుందని అంటున్నారు. "ఇప్పుడు రాకపోయినా.. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తారు. ప్రజలంతా మా నాయకుడి వెంటే ఉన్నారు." అని బాలినేనికి చెందిన ప్రధాన అనుచరుడు ఒకరు.. ఇటీవల వ్యాఖ్యానించారు. ఇది నిజమే కావొచ్చు. కానీ, ఆ రేంజ్‌లో ప్రజల మనోభావాలు ఉన్నాయా? అనేది ప్రశ్న.ప్రజల మధ్య నిత్యం ఉంటున్న నాయకులను పరిశీలిస్తే.. పాత తరం నేతలు ఎవరూ కనిపించడం లేదు. పైగా.. ఎవరికి వారు.. మౌనంగా ఉంటున్నారు. ఎక్కడా అలికిడి కూడా కనిపించడం లేదు. దీంతో ఫేడ్ అయిపోయారా? అనేది కూడా అనుమానంగానే ఉంది. కానీ.. ప్రజల నాడిని పట్టుకోవడం ఎవరి తరమూ కాదు. ఎప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో .. ఎన్నికల సమయంలో ఎలాంటి ఆలోచన చేస్తారన్నది చూడాలి. ఇప్పటికైతే.. జంపింగుల విషయంలో ప్రజల మధ్యేకాదు.. పార్టీల్లోనూ పెద్దగా చర్చ లేదన్నది వాస్తవం.

# నాడు విధ్వంసం.. నేడు ప్రగతి పథం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సాగునీటి రంగం పూర్తిగా ధ్వంసమైందని, సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దానిని తిరిగి ప్రగతి పథంలోకి తెస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**గత ప్రభుత్వంలో ప్రాజెక్టులన్నీ ధ్వంసం**

జగన్ పాలనలో ప్రాజెక్టులన్నీ నిర్వీర్యమై రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. 2014-19 మధ్య చేపట్టిన పనులను జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ పేరుతో రద్దు చేశారని నిమ్మల దుయ్యబట్టారు. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల, గుండ్లకమ్మ వంటి ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఫలితంగా ప్రతి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో సాగు దిగుబడి తగ్గి రైతులు వలసబాట పట్టారని అన్నారు.

**గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి**

గోదావరి పుష్కరాలు జరిగే 2027 జులై నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. నిర్వాసితులకు ఏడాదిలోనే రూ.1,900 కోట్లు అందించామని, 2026 నాటికి పునరావాస కాలనీలు పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా రూ.3,870 కోట్లతో ఏడాదిలో హంద్రీనీవా పనులను పూర్తి చేసి రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని భరోసా ఇచ్చారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. దెబ్బతిన్న శ్రీశైలం, ధవళేశ్వరం ప్రాజెక్టుల మరమ్మతులకు ఇప్పటికే నిధులు విడుదల చేశామని వివరించారు.

**కృష్ణా జలాలపై చర్చకు కారణమే జగన్**

కృష్ణా జలాల పంపిణీపై ప్రస్తుతం చర్చ జరగడానికి జగన్ అసమర్థ పాలనే కారణమని నిమ్మల ఆరోపించారు. 2020 అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ కొత్త ప్రతిపాదనలు తెచ్చినప్పుడు జగన్ మౌనంగా ఉండి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాష్ట్ర హక్కుల కోసం బలమైన వాదన వినిపిస్తోందని తెలిపారు. చంద్రబాబుపై ఉన్నవన్నీ ఆధారాలు లేని కేసులని, అందుకే కోర్టులు వాటిని కొట్టివేస్తున్నాయని అన్నారు.

# ఇండిగోకు జీఎస్టీ షాక్.. రూ. 117 కోట్ల భారీ జరిమానా

ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌కు జీఎస్టీ విభాగం నుంచి భారీ షాక్ తగిలింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ నిబంధనలకు సంబంధించి కొచ్చి సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ రూ. 117.52 కోట్ల జరిమానా విధించింది. ఈ మేరకు మంగళవారం కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. 2018-19, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ క్లెయిమ్ చేసిన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను జీఎస్టీ అధికారులు తిరస్కరించారు. ఈ నేపథ్యంలోనే రూ. 1,17,52,86,402 జరిమానాతో పాటు డిమాండ్ ఆర్డర్ జారీ చేసినట్లు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ తన ఫైలింగ్‌లో పేర్కొంది.అయితే, అధికారుల ఆదేశాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, దీనిపై న్యాయపరంగా తమకు గెలిచే అవకాశాలు బలంగా ఉన్నాయని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది. పన్ను నిపుణుల సలహాతో ఈ ఆదేశాలను ఉన్నత అధికారిక ఫోరంలో సవాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ జరిమానా ప్రభావం కంపెనీ ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలపై పెద్దగా ఉండబోదని కూడా వివరించింది. ఈ వార్తల నేపథ్యంలో ఇంట్రా-డే ట్రేడింగ్‌లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు ధర రూ.95 (1.64%) మేర తగ్గింది.మరోవైపు ఇవాళ ఉదయం కువైట్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో దాన్ని ముంబైకి మళ్లించిన విషయం తెలిసిందే.

# ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు..! నెల రోజుల ఉత్కంఠకు తెర

- మొదటి పేజి తరువాయి

బయటి ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆయన జైల్లోనే మరణించి ఉండొచ్చని, ఈ వార్త బయటకు వస్తే తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతాయనే భయంతో ప్రభుత్వం ఈ విషయాన్ని దాచిపెడుతోందని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాల నుంచి ఈ వదంతులు మొదలయ్యాయి.ఇమ్రాన్ ఖాన్ జనాదరణకు పాక్ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఆయన్ను ఏకాకిని చేసి, దేశం విడిచి వెళ్లేలా ఒత్తిడి తెస్తోందని ఆయన పార్టీకి చెందిన సెనేటర్ ఖుర్రం జీషాన్ ఆరోపించారు. అందుకే ఆయన ఫొటోలు గానీ, వీడియోలు గానీ విడుదల చేయడం లేదని అన్నారు. ఇంతకుముందు ఇమ్రాన్‌ను కలిసేందుకు వెళ్లిన ఆయన సోదరీమణులపై దాడి జరగడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయం చేయాలని కోరుతూ ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు ఇస్లామాబాద్ హైకోర్టు వద్ద నిరసనలు చేపట్టారు. ప్రభుత్వం పెద్ద సభలపై నిషేధం విధించినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో పెరిగిన ఒత్తిడితో ప్రభుత్వం దిగివచ్చి, ఆయన సోదరిని కలిసేందుకు అనుమతి ఇచ్చింది.72 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్.. 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత నమోదైన అవినీతి కేసుల కింద 2023 ఆగస్టు నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన కొట్టిపారేస్తున్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో విమానయాన ఖర్చులు... రూ.222 కోట్లు!

- మొదటి పేజి తరువాయి

లిమిటెడ్ (ఏపీఏసీఎల్) ద్వారా ఏకంగా రూ.222.85 కోట్లు వెచ్చించినట్లు తాజాగా వెల్లడైన రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలోనూ ఈ వ్యయం తగ్గకపోవడం గమనార్హం.

**ఏడాది వారీగా ఖర్చులు:**

2019-20: రూ.31.43 కోట్లు
2020-21: రూ.44 కోట్లు
2021-22: రూ.49.45 కోట్లు
2022-23: రూ.47.18 కోట్లు
2023-24: రూ.50.81 కోట్లు

మొత్తం ఐదేళ్ల ఖర్చును పరిశీలిస్తే... విమానాల చార్జీలకు రూ.112.50 కోట్లు, హెలికాప్టర్ చార్జీలకు రూ.87.02 కోట్లు, ఇతర నిర్వహణ ఖర్చుల కింద రూ.23.31 కోట్లు చెల్లించారు. హెలికాప్టర్ చార్జీల మొత్తాన్ని జీఎంఆర్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెల్లించినట్లు రికార్డుల్లో ఉంది.

ఈ గణాంకాలు బయటకు రావడంతో అధికార తెలుగుదేశం పార్టీ, గత ప్రభుత్వ తీరును ఎండగడుతోంది. మంత్రి నారా లోకేశ్ పర్యటన ఖర్చులతో పోలుస్తూ టీడీపీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. "18 నెలలు మంత్రిగా ఉన్నప్పుడు లోకేశ్ తన హెలికాప్టర్/ప్రత్యేక విమాన ప్రయాణాలకు ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. కానీ, 60 నెలలు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రూ.222 కోట్లు ఖర్చు చేశారు" అని టీడీపీ ఆరోపించింది.మరోవైపు, సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు వచ్చిన సమాధానంలో... మంత్రి నారా లోకేశ్ తన హైదరాబాద్ ప్రయాణాలకు సంబంధించిన 77 విమాన టికెట్ల ఖర్చును పూర్తిగా సొంతంగానే భరించారని, ప్రభుత్వ ఖజానాపై ఎలాంటి భారం పడలేదని స్పష్టమైంది.

# పవన్ కల్యాణ్ తలతిక్క మాటలు మానుకోవాలి

- మొదటి పేజి తరువాయి

ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు.గత వారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్, సముద్రపు నీటి వల్ల దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా, "ఇక్కడి పచ్చని కొబ్బరి చెట్లను చూసే ప్రత్యేక రాష్ట్ర (తెలంగాణ) డిమాండ్ వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే తాజా వివాదానికి కారణమయ్యాయి. పవన్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీహరి మండిపడ్డారు. "తెలంగాణ వనరులు వాడుకుని ఈ స్థాయికి ఎదిగావు. రాజకీయ మైలేజ్ కోసం రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు. అన్నదమ్ముల్లా విడిపోయిన మనం కలిసుండాలి" అని శ్రీహరి హితవు పలికారు. పనితనంతో ప్రజల మెప్పు పొందాలని, అనవసర వ్యాఖ్యలతో కాదని సూచించారు. తన వ్యాఖ్యలను పవన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు.

# మేమిద్దరం అన్నదమ్ముల్లాంటి వాళ్లం

- మొదటి పేజి తరువాయి

సదాశివనగర్‌లో ఉన్న శివకుమార్ నివాసంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశం అనంతరం ఇరువురు నేతలు తాము ఐక్యంగా ఉన్నామని, కలిసికట్టుగా పనిచేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి మార్పు అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం, రాహుల్ గాంధీ తీసుకునే ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం సిద్ధరామయ్య.. "తాను, శివకుమార్ అన్నదమ్ముల్లాంటి వాళ్లం. పార్టీ కోసం ఎప్పుడూ కలిసే పనిచేస్తాం. శివకుమార్ ఎప్పుడు సీఎం అవుతారని కొందరు అడుగుతున్నారు. అధిష్ఠానం ఎప్పుడు నిర్ణయిస్తే అప్పుడే అవుతారు" అని బదులిచ్చారు. ఈ నెల 8 నుంచి జరిగే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. బీజేపీ అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమవుతోందని, ఆ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటామని వివరించారు.

**సిద్ధరామయ్య కోసం ప్రత్యేకంగా నాటు కోడి వంటకాలు**

ఈ అల్పాహార విందు భేటీలో ఆహారం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్ధరామయ్య కోసం ప్రత్యేకంగా ఇడ్లీ, ఆయన ఇష్టపడే 'నాటు కోడి పులుసు' సిద్ధం చేశారు. తాను మాంసాహారినని, శివకుమార్ శాకాహారి అని సిద్ధరామయ్య సరదాగా వ్యాఖ్యానించారు. "అసలైన నాటు కోడి ఇక్కడ దొరకదని, ఊరి నుంచి మంచి కోడిని తెప్పించమని శివకుమార్‌ను అడిగాను" అని ఆయన చెప్పడం నవ్వులు పూయించింది. శాకాహారి అయిన శివకుమార్ ఇడ్లీ, సాంబార్‌తో సరిపెట్టుకున్నారు.ఈ సమావేశంలో శివకుమార్ సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్, ఎమ్మెల్యే హెచ్.డి. రంగనాథ్ కూడా పాల్గొన్నారు. సిద్ధరామయ్యకు డీకే సోదరులు ఘనస్వాగతం పలికారు. సురేశ్, రంగనాథ్ ముఖ్యమంత్రి పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ భేటీ ద్వారా తాము ఐక్యంగా ఉన్నామనే బలమైన సందేశాన్ని పార్టీ శ్రేణులకు పంపినట్లయింది.

# పార్టీ బలోపేతమే లక్ష్యం.. టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి

- మొదటి పేజి తరువాయి

రెండో రోజు పలు కీలక అంశాలపై పార్టీ సీనియర్ నేతలు ఎంపీపీలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల అమలు, కార్యకర్తలకు పార్టీ అందిస్తున్న బీమా, సాధికారత, సోషల్ మీడియా, టెక్నాలజీ, 'మై టీడీపీ' యాప్ వినియోగం వంటి అంశాలపై ఎమ్మెల్యేలు కూన రవికుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తదితరులు అవగాహన కల్పించారు.

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్‌లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న మండల స్థాయి నాయకులకు వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, పలువురు సీనియర్ నేతలు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ.. క్యాడర్ నుంచి నాయకులుగా ఎదిగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి విశ్వసనీయతను పొందాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పనిచేసి, పార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉండేలా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

# బంగాళాఖాతంలో భూకంపం

- మొదటి పేజి తరువాయి

ఖాతా ద్వారా తెలిపింది. దీంతో తీరప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఇదిలా ఉండగా, గత నవంబర్ 21న హిందూ మహాసముద్రం ప్రాంతంలో కూడా ఇదే తరహాలో భూకంపం సంభవించింది. ఆ సమయంలో భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా, 10 కిలోమీటర్ల లోతున నమోదైందని ఎన్‌సీఎస్ తన నివేదికలో పేర్కొంది.

# అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్..

## భూసేకరణకు ఉత్తర్వులు జారీ

- మొదటి పేజి తరువాయి

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులను విడుదల చేశారు.రెండో విడతలో భాగంగా రాజధాని పరిధిలోని అమరావతి, తుళ్లూరు మండలాల్లో మొత్తం 16,666.57 ఎకరాల భూమిని సమీకరించనున్నారు. ఇందులో 16,562.52 ఎకరాలు పట్టా భూములు కాగా, 104.01 ఎకరాలు అసైన్డ్ భూములుగా ఉన్నాయి. ఈ సమీకరణ పూర్తయ్యాక, అదనంగా 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా అందుబాటులోకి వస్తుంది. దీంతో రాజధాని అభివృద్ధి పనుల కోసం మొత్తం 20,494 ఎకరాలు సిద్ధం కానున్నాయి.

**సమీకరించనున్న భూముల వివరాలు:**

అమరావతి మండలం (7,465 ఎకరాలు): వైకుంఠపురం, పెద్దమద్దూరు, ఏంద్రాయి, కర్లపూడి లేమల్లే గ్రామాల్లో భూములను సమీకరించనున్నారు.

తుళ్లూరు మండలం (9,097 ఎకరాలు): వడ్లమాను, హరిశ్చంద్రాపురం, పెద్దపరిమి గ్రామాల్లో భూ సమీకరణ చేపట్టనున్నారు.భూ సమీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్‌డీఏ కమిషనర్‌కు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే మొదటి విడతలో భూములను సమీకరించగా, ఇప్పుడు రెండో విడత కూడా పూర్తయితే అమరావతిలో మౌలిక వసతుల నిర్మాణానికి అవసరమైన భూమి పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# నెల్లూరు మేయర్ పై అవిశ్వాసం... 18న ఓటింగ్!

- మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. నెల్లూరు కార్పొరేషన్‌లో మొత్తం 54 డివిజన్లు ఉన్నాయి. అయితే, ఇటీవల రాజకీయ సమీకరణాలు మారడంతో వీరిలో 40 మందికి పైగా కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. ప్రస్తుతం టీడీపీకి 42 మంది కార్పొరేటర్ల మద్దతు ఉంది. ఈ సంఖ్యా బలంతో, కొత్త మేయర్‌ను ఎన్నుకోవాలనే ఉద్దేశంతో కార్పొరేటర్లు ఇటీవల కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసులు అందజేశారు.ఈ నోటీసులను పరిశీలించిన కలెక్టర్, అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకు తేదీని ఖరారు చేశారు. డిసెంబర్ 18న జరిగే ప్రత్యేక సమావేశంలో ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఓటింగ్‌తో ప్రస్తుత మేయర్ స్రవంతి భవితవ్యం తేలిపోనుంది. అనంతరం కొత్త మేయర్ ఎన్నికకు మార్గం సుగమం కానుంది.

# గంజాయి గుండాలను కఠినంగా శిక్షించాలి



బుచ్చిరెడ్డిపాళెం పెన్ పవర్ డిసెంబర్ 2.:నెల్లూరు కల్లూరు పల్లిలో పెంచలయ్య హత్య కారణమైన గంజాయి గుండాలను కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతను చెడు మార్గాల వైపు వెళ్లకుండా పెంచలయ్య వారిని వ్యాపారాలు, సామాజిక కార్యక్రమాల వైపు తీసుకెళ్లడంతో గంజాయి వ్యాపారం చేస్తున్న అక్కడ స్థానికంగా ఉన్న గుండాలు తమకు అడ్డంగా ఉన్నారని పెంచలయ్యను అత్యంత దారుణంగా నరికి చంపడాన్ని ఖండించారు. జిల్లాలో ఎక్కడ కూడా గంజాయి, మాదకద్రవ్యాలు లేకుండా అన్ని రాజకీయ పార్టీలు కలిసికట్టుగా అంతం చేయాలన్నారు. పోలీసులు గంజాయి వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి సంఘటన జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు, రైతు సంఘం కార్యదర్శి పుతైటి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తాటిబోయిన నారాయణ, కార్యదర్శి తంబి రమణయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు గరికపాటి సురేష్, నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు, మద్ది శెట్టి సురేష్, నన్నం మాధవయ్య, షేక్ ఖాదర్ భాషా, దత్త శ్రీ కోటయ్య క్రిష్ణ ప్రసాద్, మల్లికార్జున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస నియోజనగుహనిర్మాణం పథకం



బుచ్చిరెడ్డిపాళెం పెన్ పవర్ డిసెంబర్ 2.:బుచ్చిరెడ్డిపాళెం గ్రామ ప్రజలు తెలియజేయమనగా మినిస్టర్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ గురించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి ఆవాస నియోజన గుహనిర్మాణ పథకాన్ని ప్రజల కోరిక పై రాష్ట్ర కోరికపై ఈనెల డిసెంబర్ 14. వరకు సర్వేను సమ్మక్కంగా నిర్వహించే దానికి పోరిగేచటం జరిగింది ఆ ఉత్తరాలు కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి మన రాష్ట్రం నుంచి మన జిల్లాకు రావటం జరిగింది అందువల్ల ప్రధానమంత్రి ఆవాస పథకం కింద గుహనిర్మాణానికి ఎలిజిబుల్ పర్సన్స్ ఎవరైనా ఉంటే వాళ్ల పేర్లు నిర్వహించే గ్రామ సచివాలయంలో ని ఇంజనీరింగ్ అసిస్టెంట్ వద్దకే వెళ్లి నమోదు చేసుకొని ఇంజనీర్ అసిస్టెంట్లకు మేము తెలపటం జరిగింది మీరు వాళ్ల వద్దకి తెలిపిన వెంటనే మీ వరదకి వచ్చి మీ ఇంటి దగ్గరికి వచ్చి వెరిఫై చేసి మీరు ఎలిజిబుల్ లా కాదా చూసి వారు సదర రిపోర్టులు జిల్లా అధికారులకు పంపబడి రాష్ట్ర ప్రభుత్వానికి ఆ రిపోర్టు చేర్చబడి అక్కడ నుంచి మంజూరైన లబ్ధి పొందే అరులు అవుతారని మీ అందరికీ తెలియజేస్తున్నాము బుచ్చిరెడ్డిపాళెం మండల ప్రజా పరిషత్తు హౌసింగ్ ఏఈ తరఫున తెలియజేస్తున్నాము ఎంపీడీవో రాంతుల్లయ్య

# శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థాన స్థలం లీజుకై వేలం నిర్వహణ



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 2,:పట్టణంలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సర్వేనెంబర్ 467లో 16 సెంట్ల ఖాళీ స్థలానికి 11 సంవత్సరాలకు లీజు, మరియు రెండు సెంట్లు గల మూడు షాపు రూములకు మూడు సంవత్సరములకు బహిరంగ వేలం నిర్వహించగా సంవత్సరం ఒకటికి ఎనిమిది లక్షల 81 వేల రూపాయలు ఆదాయం వచ్చింది.కాగా మంగళవారం ఈబహిరంగ వేలం దేవాదాయశాఖ ఉప కమీషనర్ గురుప్రసాద్ మరియు పర్యవేక్షణలో చిత్తూరు సహాయ కమీషనర్ కే.చిట్టెమ్మ, మరియు మదనపల్లె డివిజన్ తనిఖీదారు పి.శశికుమార్ తనిఖీదారు దేవాదాయ శాఖ మదనపల్లి డివిజన్ దేవస్థాన కార్య నిర్వాహణాధికారి కే. కమలాకర్,దేవస్థాన పాలక మండలి చైర్మన్ ఆర్.మురళికృష్ణ మరియు కమిటీ సభ్యులు,దేవస్థాన అర్చకులు,సిబ్బంది, స్వామివారి భక్తాదులు పాల్గొన్నారు.

# ముసలిపేడు క్షతగాత్రులను ఆదుకోవాలి తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి, పెన్ పవర్,డిసెంబర్ 2 :ఏర్పేడు మండలం,ముసిలిపేడు గ్రామం వద్ద గల బతినయ్య కోనకు వెళ్లిన భక్తులు మార్గమధ్యంలో వరద నీరు ఉధృతిగా ప్రవహించడం వల్ల దారి తప్పి వారు అడవి లోనే చికుకుపోయారు వారిని రక్షించి వెనుకకు రప్పిచ్చే ప్రయత్నంలో భాగంగా ఏర్పేడు మండలం ఎమ్ ఆర్ ఓ ఎంపీడీఓ తో కలిసి పర్యవేక్షిస్తున్న తలపా దామోదరం రెడ్డి.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భక్తులు అందరూ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షితు వారి కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎం ఆర్ ఓ మరియు ఎంపీడీఓ నిత్యం పర్యవేక్షిస్తు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,అరుణ్,అజిత్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ కూడలిలో రాస్తారోకో చేపట్టిన వామపక్ష పార్టీ నాయకులు.

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 2:కామ్రేడ్ పెంచలయ్య హత్యకు నిరసనగా వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఇచ్చిన నెల్లూరు జిల్లా బంద్ పిలుపులో భాగంగా మంగళవారం కావలిలో వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఆర్టిసి బస్టాండు సెంటర్ లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు కోపర్తి నాగరాజు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్ లక్ష్మారెడ్డి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు జి వెంకటేశ్వర్లు, యు డి ఎస్ యు మాజీ నాయకులు కే భాస్కర్, మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఆర్డిటి కాలనీలో నివాసం ఉంటున్న సిపిఎం కార్యకర్త ప్రజా కళాకారుడు కామ్రేడ్ పెంచలయ్యను గంజాయి మూకలు హత్య చేయడాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండిస్తు ఆయనకు జోహార్లు అర్పిస్తున్నామని అన్నారు. పెంచలయ్య నివాసం ఉంటున్న కాలనీలో గంజాయి డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలు ను అమ్మకుండా ఆ కాలనీలో యువతని ప్రజలను చైతన్య పరుస్తూ మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయడంతో గంజాయి మూకలు పథకం ప్రకారం అత్య చేశారని ఇలాంటి మూకలను కఠినంగా శిక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలు ఈ రాష్ట్రంలో లేకుండా చేస్తామని చెప్పిందని అధికారంలోకి చూసి చూడనట్లుగా ఉన్నదని దీనివలన గంజాయి అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం గంజాయి ఇతర మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేయడానికి గట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ గంజాయి అంతి మించే వరకు గతంలో జరిగిన సారా పోరాటం లాగా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు ఎస్ వెంకయ్య, పి తిరుపాలు, వై కృష్ణమోహన్, బి కృష్ణయ్య, జై మధుసూదన్ రావు, సిపిఐ నాయకులు పి బోస్ ,డి దర్గా బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరి కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి వినీల్, ఎస్.కె అహ్మద్, డివైఎఫ్ఐ నాయకులు కే చెన్నయ్య, మహిళా సంఘం నాయకులు ఎం శైలజ ఎస్ కె షబీర షామీమా తోపాటు వామపక్ష ప్రజా సంఘా లో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తలస్సేమియా బాధిత చిన్నారులకు చేయూత.

కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 2:తలసేమియా బాధిత చిన్నారులకు తమవంతు చేయూత అందిస్తామని పలువురు పేర్కొన్నారు. మంగళవారం రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ సహాయకులు ఒగ్గు సుజల్ కుమార్, గ్రీన్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు వేమూరు గాయత్రి, విశ్రాంత ఉపాధ్యాయులు సీతారామయ్య, మార్కండేయలు సందర్శించి, అక్కడ రక్తమార్పిడి చేయించుకుంటున్న తలసేమియా బాధిత చిన్నారులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నిర్వాహకులు వారి చేతుల మీదుగా చిన్నారులకు మందులు, పౌష్టిక ఆహారం, భోజనం పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా ఒగ్గు సుజల్ కుమార్ మాట్లాడుతూ, తాను కొంతమంది చిన్నారులను దత్తత తీసుకుని వారికి ప్రతీనెలా అయ్యే మందులు, పౌష్టిక ఆహారం కొరకు అయ్యే ఖర్చు భరిస్తానని ప్రకటించారు. విశ్రాంత ఉపాధ్యాయులు సీతారామయ్య, మార్కండేయలు చిన్నారుల ఖర్చు నిమిత్తం తమ పెన్షన్ నుండి ప్రతీనెలా కొంతమంది మొత్తం అందజేస్తామని తెలుపగా, గ్రీన్ హాండ్స్ అధ్యక్షురాలు వేమూరి గాయత్రి తమ సంస్థ సభ్యుల నుండి ఆర్థిక సహకారంతో పాటు తలసేమియా బాధిత చిన్నారుల కోసం శిబిరాలు నిర్వహించి రక్తం సేకరిస్తానని హామీ ఇచ్చారు. వారిని రెడ్ క్రాస్ బాధ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తలసేమియా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్,కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, జిల్లా పాలకమండలి సభ్యులు కె శ్రీహరిరెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, విశ్రాంత యంఈఓ కల్లయ్య, బోరెడ్డి రజని, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రి ఆనం సుడిగాలి పర్యటన...



నెల్లూరు:పెన్ పవర్ డిసెంబర్ 2.ఆత్మకూరు మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర దేవాదాయశాఖ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు. పలు కాలనీల్లో స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని, పరిష్కరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. వార్డు కౌన్సిలర్లు, స్థానిక నేతల నుంచి సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో జరగాల్సిన అభివృద్ధి చాలా వుందని, ప్రణాళికాబద్ధంగా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అన్ని వార్డుల్లో డ్రైనేజీ, రహదారుల వ్యవస్థ పటిష్టం కావాల్సి వుందన్నారు. విస్తరించిన ఆత్మకూరు శివారు ప్రాంతాల్లో కనీసం రోడ్లు, డ్రైన్లు కూడా లేవన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకుంటూ ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. డ్రైనేజీల నిర్మాణానికి రూ. 2కోట్లు, సిమెంటురోడ్ల నిర్మాణానికి రూ.5.10 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఇది ఆరంభం మాత్రమేనని రహదారి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 7 రహదారుల ఏర్పాటుకు 27 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. అలాగే వీర్లగుడిపాడుకు రహదారి సౌకర్యం కల్పించి సంగం జాతీయరహదారితో అనుసంధానం చేసేలా బీరాపేరు వాగుపై 25 కోట్లు బ్రిడ్జి నిర్మాణం మంజూరైనట్లు చెప్పారు. త్వరలో ఈ పనులన్నీ కూడా ప్రారంభమవుతున్నాయ

# వరదనీటి ప్రవాహాన్ని పర్యవేక్షించిన కమిషనర్ వై ఓ నందన్...

నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 2. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నగరవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు వరదనీటి ప్రవాహాన్ని పర్యవేక్షించేందుకు మంగళవారం ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి వివిధ ప్రాంతాలలో పర్యటించారు.ముందుగా మాగుంట లేఔట్ కే.కే.ఆర్ గౌతం పాఠశాల సమీపం ఐదో వీధిలో రోడ్లపై నిలిచిన వరద నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు కచ్చ డ్రైన్ ఏర్పాటు చేయమని ఆదేశించి పనులను పర్యవేక్షించారు.స్థానికంగా ఉన్న ఎం.ఎస్.ఆర్ పార్కు సమీపంలో రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.విజయ మహల్ గేటు ప్రాంతం నేతాజీ పైలెట్ స్కూల్ పరిసర ప్రాంతాలలో మెగా డ్రైన్ కాలువలో వరదనీటి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు.కొత్త హాల్ సమీపంలోని జయ దర్శన్ అపార్ట్మెంట్ సమీపంలో మెగా డ్రైను కాలువలో వరద నీటి ప్రవాహానికి ఇటీవల చేపట్టిన పూడికతీత పనులను కమిషనర్ పరిశీలించారు.స్థానిక వెంకటరమణ హోటల్ సమీపంలోని మెగా డ్రైన్ కాలువపై చేపట్టిన అక్రమ నిర్మాణాలను యుద్ధ ప్రతిపాదికన తొలగించి, డ్రైను కాలువలలో వరదనీటి ప్రవాహం సాఫీగా జరిగాలా చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు



# దేవాంగ ప్రముఖులకు వాయులింగ శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం



శ్రీకాళహస్తి,పెన్ పవర్,డిసెంబర్ 2 :జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం వేద పండితుల ఆశీర్వచనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు పులి రామచంద్ర ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు శ్రీ వుటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అధ్యక్షులు శ్రీ బండారు ఆనంద్ ప్రసాద్,పిచ్చుక శ్యామ్ చేనేత విభాగం అధ్యక్షులు మరియు చింతబట్ల గంగ సత్యనారాయణ శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం దగ్గరుండి వేద పండితులు ఆశీర్వచనం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం అంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు శ్రీ పులి రామచంద్ర దగ్గరుండి స్వామి వారి దర్శనం అమ్మవారి దర్శనం చేయించిన పులి రామచంద్ర కు వారు ధన్యవాదాలు తెలియజేశారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం పెద్దలు పూజ్యులు

### గంజాయి తరలిస్తున్న ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 2,గంజాయి తరలిస్తున్న ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని, నిందితుల నుండీ గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ డేగల ప్రభాకర్ అన్నారు. ఈమేరకు మంగళవారం పట్టణ పోలీసు స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెద్దపంజాణి మండలం, రామాపురం గ్రామ సమీపం బసాపురం క్రాస్ వద్ద పంజాణి తాసిల్దార్ హనుమంతు మరియు ఎస్.ఐ.మారెప్ప లు మరియు సిబ్బందితో పెద్దపంజాని మండలం శంకర్రాయపేటకు చెందిన షేక్ మస్తాన్, పుంగనూరు టౌన్ కు చెందిన శ్యామలను అదుపులోకి తీసుకొని, నిందితుల నుండి మొత్తం సుమారు 2 కేజీల,100గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని,వాటి మతింపు సుమారు 31వేల 5వందలు విలువ ఉంటుందన్నారు.ఆలాగే నిందితులను అరెస్ట్ చేశామన్నారు.కాగా నిందితురాలు శ్యామల ఈ గంజాయిని విజయవాడ రైల్వే స్టేషన్ నందు గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కొని తెచ్చి, మరొక ముద్దాయి షేక్ మస్తాన్ తో కలసి చుట్టుప్రక్కల ప్రాంతాల్లో అధిక మొత్తానికి అమ్ముతున్నట్లు తమ విచారణలో తెలిసిందని ఆయన తెలిపారు. ఇందులో సి.ఐ లు పరశురాముడు, మురళీమోహన్ మరియు ఎస్.ఐ లు లోకేశ్వర్ రెడ్డి,స్వర్ణతేజ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన..... ఎంఈఓ .షేక్ మస్తాన్ వలి.



సీతారామపురం పెన్ పవర్బిడిసెంబర్ 02:మండలంలోని పడమటిరొంపి దొడ్ల ఎంపీపీ పాఠశాలను మంగళవారం ఎంఈఓ షేక్ మస్తాన్ వలీ తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యం, అసైన్మెంట్ పుస్తకాలను పరీక్షించారు. 5వ తరగతి విద్యార్థులకు జ్ఞానేంద్రియాల పాఠ్యాంశముపై ముచ్చటించారు.పలు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలతో అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులు గురువుల పట్ల ప్రేమాభిమానాలు చూపాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

# బత్తినయ్య కోన లో చిక్కుకున్న భక్తులను సురక్షితంగా వారి కుటుంబాలకు చేర్చాలి


### - జనమాల గురవయ్య



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 2 :ఏర్పేడు మండలంలోని ముసలిపేడు బత్తినయ్య కోన( భక్తకంటేశ్వర స్వామి ఆలయం) కు సోమవారం నాడు వెళ్లిన భక్తులు మంగళవారం నాడు తిరిగి రావడానికి మధ్యలో వరద ప్రవాహం ఎక్కువ అవడం వల్ల అక్కడే చిక్కుకున్నారు వారికి సరైన దారి తెలియక అడవులలో అల్లాడుతున్నారు వారిని సురక్షితంగా వారి కుటుంబాలకు చేర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వారిని సురక్షితంగా చేర్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రీ కాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ఒక ప్రకటనలో కోరారు.అటవీ ప్రాంతంలోనే రాగలిగితే బత్తినయ్య గిరిజన కాలనీ వరకు దారి ఉన్నప్పటికీ వారికి సరైన అవగాహన లేకపోవడం వల్ల అడవుల్లో చిక్కుకున్నారని స్థానికుల సహకారం తీసుకుని పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అడవి మార్గంలో నుండి గిరిజన కాలనీ వరకు రావడానికి వెంటనే కృషి జరగాలని అక్కడ చిక్కుకున్న సుమారు 15 మంది భక్తులు అందులో ఉన్నారని సమాచారం వారికి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు అందుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి...

### ఎంఈఓ షేక్ మస్తాన్ వలి..



సీతారామపురం పెన్ పవర్బి డిసెంబర్ 02సీతా రామ పురం మండలంలో ఖాళీగా ఉన్న ఒక్క అకడమిక్ ఇన్స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ఎంఈవో షేక్ మస్తాన్ వలీ తెలిపారు.జెడ్పీహెచ్ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ - 1 పోస్టు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు.ఈనెల 5వ తేదీలోగా ఎంఈఓ కార్యాలయంలో అభ్యర్థుల అర్హతా పత్రాలతోపాటు దరఖాస్తు అందజేయాలన్నారు.6వ తేదీ ఎంపిక చేసి 8వ తేదీ విధులకు హాజరుకావాలన్నారు.

# కావలి లో 7 విద్య వాలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం..



కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ )డిసెంబర్ 2:కావలి మండలంలోని 7 పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ పోస్టులను విద్య వాలంటీర్ల ద్వారా భర్తీ చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ అనుమతి ఇచ్చిందని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి మండల పరిధిలోని మూడు హై స్కూల్స్ మరియు ఒక యూపీ స్కూల్తో కలిపి మొత్తం 7 పాఠశాలల్లో అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి అన్నారు. సోషల్, సంస్కృతం, ఉర్దూ, హిందీ, తెలుగు, మరియు ఇంగ్లీష్ సబ్జెక్టుల పోస్టులను భర్తీ చేయుటకు విద్యాశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. కావునఅభ్యర్థులు తమ దరఖాస్తు ఫారమ్‌లను తేదీ 05-12-2025 సాయంత్రం లోపు కావలి లోని ఎంఆర్సి కార్యాలయంలో సమర్పించాలి అని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం 8247018352, 7013731031 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# నిండా మునిగిన అన్నదాతలు.. నీట మునిగి మురుగుతున్న వరి నాట్లు వేసిన పొలాలు ...

పెళ్లకూరు, పెన్ పవర్, డిసెంబర్ 2ప్రకృతి అన్నదాతలపై పగ తీర్చుకుంటుంది. వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతన్నల వెన్ను విరుస్తోంది. ఈ ఏడు అత్యధిక వర్షాలతో అన్నదాతలు వరి సాగుపై తీవ్ర ప్రభావం చూపుతోంది.అధిక వర్షాలతో వేసిన వరి నారుమళ్లు నీట మునిగి మురిగి పోయాయి.చేసిన అప్పులు ఎలా తీర్చాలన్న బెంగ పెట్టుకున్నారు. ఈ సంఘటన తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో నేడు రైతాంగం ఈ సమస్యలతో సతమతమవుతున్నారు.మండల పరిధిలోని పెళ్లకూరు, రావులపాడు,భీమవరం, టెంకాయ తోపు తదితర గ్రామాలతో పాటు నేడు కురిసిన తీవ్ర వర్షానికి నీటి ప్రవాహంతో వేసిన వారు నారుమల్లు వందలాది ఎకరాలు ప్రవాహపు నీటితో మునిగిపోయాయి. ఎకరంకు సుమారు 15000 రూపాయలు చెల్లించి రెండు మార్లు వేసిన వారి పైర్లు మునిగిపోయి. పొలాలు చెరువులుగా మారడంతో అప్పు ఎలా తీర్చాలి అన్న ఆలోచనలో పడ్డారు. వరి పైర్లు నీటిలో మునిగిపోయి మునిగిపోవడంతో మళ్లీ





వరి నాట్లు వేయడం ఎలా అనే ఆందోళనలో రైతులు ఉన్నారు. విపత్తు రైతన్నలనుముంచేస్తుంది. తెలుగు గంగ నీ టి ప్రవాహంతో పాటు, పలు గ్రామాల చెరువుల నుండి ఈ గ్రామ పొలాల్లో ప్రవహించడంతో రైతన్న ఆశ ఆవిరైపోయింది. అప్పులు చేసి వరి సాగు చేస్తున్నాం.. పూర్తిగా నష్టపోయాం మమ్ము ఆదుకోండి అంటూ అధికారులకు మొర పెడుతున్నారు." నష్టపరిహారం చెల్లించే విధంగా అధికారులు సహకరించాలని కోరుతున్నారు.

# పెన్ పవర్ కథనానికి స్పందించిన పంచాయితీ అధికారులు...

## రోడ్డుకి ఇరువైపులా మరమ్మత్తులు

సీతారాంపురం పెన్ పవర్బిడిసెంబర్ 02:సీతారాంపురం గ్రామపంచాయతీ లోని బస్టాండ్ సెంటర్ నుండి హైవే సమీపందాక ఇరువైపుల రోడ్డుకు చెట్లు మరియు రోడ్డు మార్జిన్ ను సోమవారం రాత్రి పంచాయతీ కార్యదర్శి పిడుగు రవి ఆధ్వర్యంలో రోడ్డు మార్జిన్ సరిచేసి వాహనదారులకు కాలేజీ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేశారు. గతంలో పెన్ పవర్ లో వచ్చిన కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు . రోడ్డుకి ఇరువైపులా చెట్లు నరికి జెసిబి తో మార్జిన్ సరి చేయడంతో. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీతారాంపురం పంచాయతీలోని నారంపేట మరియు ఇబ్బందిగా ఉన్న ప్రదేశాలలో జెసిబి తో రోడ్డు మార్గాలను సరి చేశారు





## సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని గొడపోస్టర్లు విడుదల



ధర్మవరం: సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు స్థానిక టిఆర్టి వీధిలోని వాటర్ ట్యాంక్ వద్ద జరిగిన,మున్సిపల్ కార్మికసంఘం జనరల్ బాడీ సమావేశంలో గోడ పోస్టులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, అనంతపురం జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కోశాధికారి ఆదినారాయణ, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారం మాట్లాడుతవిశాఖపట్నం లో ఈనెల 31 నుండి జనవరి 4 వరకు, జరిగే ఆల్ఇండియా సిఐటియు. మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వల్ల భవిష్యత్తులో కార్మికులు ఎదుర్కొనే సమస్యలగురించి చర్చించిన అనంతరం, స్థానిక సమస్యల పైన చర్చించడం జరిగింది అని తెలిపారఇక్కడ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన,స్థానిక మున్సిపల్ కమిషనర్ను కలిసపారిశుధ్యం ,ఇంజనీరింగ్ కార్మికులకు తల్లికి వందనంతో సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని, జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. గతరెండు నెలలుగా ఏపీ సి ఓ ఎస్ , కోవిడ్ అడిషనల్ కార్మికులకు జీతాలు రాలేదని, శ్రీసత్య సాయి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో కార్మికులకు ఎక్కడ జీతాలు పెండింగ్లో లేవని, ఒక్క ధర్మవరం మున్సిపాలిటీలోనే జీతాలు పెండింగ్లో ఉన్నాయని, ఈనెల.10 వ తేదీ, లోపు కార్మికులకు జీతాలు రాకుంటే ఈనెల,11 వ తేదీన సమ్మె నోటీసు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంశ్రామిక మహిళ నాయకురాలు పెద్దక్క, రెగ్యులర్ కార్మిక సంఘం నాయకులు పుల్లన్న, మున్సిపల్ పట్టణ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.బాబు, ముకుంద, బొగ్గు నాగరాజు,అనిల్, దస్తగిరి, కోవిడ్ అడిషనల్ కార్మికులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ స్థాపనకు భూమి పూజ.



ధర్మవరం :ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై ధర్మవరంలో వాజ్పేయి విగ్రహం కొరకు భూమి పూజ లు మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం ప్రజలు గౌరవంగా స్మరించుకునేలా, ఈ నెల 11వ తేదీన కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్పేయి గారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వారు తెలిపారు.అటల్ బిహారీ వాజ్పేయి గారు దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్యం బలపరచడానికి చూపిన అసాధారణ సేవలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ విగ్రహ స్థాపన చేపడుతున్నామని తెలిపారు. ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా, ప్రజలు ఆదర్శంగా చూసే నేతల స్మారక నిర్మాణాలకు ఎల్లప్పుడూసాయపడుతున్నామని కూడా తెలిపారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు


# ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు ...

**క్రీడలతోనే మానసిక ఉల్లాసం. ..ఎంఈవో షేక్ మస్తాన్ వలీ.**

సీతారామపురం పెన్ పవర్బిడిసెంబర్ 02:సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి జెడ్పీహెచ్ స్కూల్లో మంగళవారం ఉపాధ్యాయులకు మండల స్థాయి ఉపాధ్యాయపోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ,క్రీడలతోనే మానసిక ఉత్తేజం కలుగుతుందని ,ఆరోగ్యానికి విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయని ఎంఈఓ మస్తాన్ వల్లి అన్నారు.ఎప్పుడు విద్యార్థులకు పాఠాలు బోధించటమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొంటే కొంత ఉత్సాహంగా ఉంటుందని పలువురు ఉపాధ్యాయులు అన్నారు.ఈ పోటీలలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండు జట్టుగా 32 మంది ఉపాధ్యాయులు మొదటి రోజు పాల్గొన్నారు. గెలుపొందిన వారు డివిజనస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో షేక్ మస్తాన్ వలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేష్. భౌతికకాయానికి నివాళులర్పించిన విద్యుత్ శాఖ అధికారులు...



సీతారామపురం పెన్ పవర్బి (డిసెంబర్ 2):సీతారాంపురం మండలంలోని విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పబ్బులేటిపల్లి కి చెందిన మహామలూరి వెంకటేష్ భౌతికకాయని మంగళవారం ఆ శాఖ అధికారులు సిబ్బందితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు . ఈఈ భాను నాయక్ మాట్లాడుతూ...వెంకటేష్ విధి నిర్వహణలో నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసిన సిబ్బందిలో ఒకరిగా నిలిచారని విధి నిర్వహణలో ఎప్పుడూ ముందు ఉండేవాడని, ఆయన మరణం విద్యుత్ శాఖకు తీరని లోటుగా పేర్కొన్నారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈఈ భాను నాయక్, డిఈ సుధీర్ చౌదరి, ఏఈ శ్రీహరి, జెఈ కిరణ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# అద్భుతం అంటే ఏమిటి?

నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 2ఉపచేతన మనస్సు యొక్క శక్తిసైన్స్ నిరూపించలేనిది ఏదైనా, అది ఒక అద్భుతం అని చెప్పవచ్చు.ఈ రోజు మనం అలాంటి ఒక కథను పంచుకుంటున్నాం, ఇది చదివిన తర్వాత మనం ఏదీ అసాధ్యమని అనిపించదు. మనకు కావలసిందల్లా మనలోని ఆ శక్తిని గుర్తించడమేఅమెరికాకు చెందిన మోరిస్ గుడ్ మాన్ కథ ఇది. మోరిస్ గుడ్ మాన్ కాలేజీ పూర్తిచేయకుండానే వెలివేయబడ్డవాడు. తన జీవితంలో ఏమి చేద్దామనుకుంటున్నాడో అతనికే తెలియదు. అతను తన జీవితాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఏ మార్గాన్ని కనుగొనలేకపోయాడుఒకరోజు అకస్మాత్తుగా, 'థింక్ అండ్ గ్రో రిచ్' ( ఆలోచించు, సంపన్నుడివి అవ్వు ) అనే పుస్తకాన్ని చూసాడు. గుడ్ మాన్ కుతూహలంతో ఆ పుస్తకాన్ని చదవడం ప్రారంభించాడు. అందులో ఉపచేతన మనస్సు గురించి తెలుసుకున్నాడు. అతను దాని గురించి చదవడం ప్రారంభించి, తన ఉపచేతన మనస్సును విస్తరించుకోవడానికి ప్రయత్నించాడు. తన ఉపచేతన మనస్సు యొక్క లోతులలోకి వెళ్లడం ప్రారంభించినప్పుడు, తన జీవితాన్ని ముందుకు నడిపించడానికి లోపలి నుండి ఒక మార్గాన్ని కనుగొనడం ప్రారంభించాడు. కొంతకాలం తర్వాత, అతను తన సొంత వ్యాపారాన్ని ప్రారంభించాడు. కొన్ని సంవత్సరాలలోనే, ఒక విజయవంతమైన వ్యాపారవేత్త అయ్యాడుఅయితే ఈ కథ ఇక్కడితో ముగియలేదు. మోరిస్ గుడ్ మాన్ విజయవంతమైన వ్యాపారవేత్త అయిన తర్వాత, తాను స్వంతంగా ఒక విమానాన్ని కొనుక్కున్నాడు. పైలట్ లైసెన్స్ తీసుకుని, దానిని తానే నడపడం ప్రారంభించాడు. ఒకరోజు, అతను గాలిలో ఉండగా, అకస్మాత్తుగా విమానం ఇంజిన్ ఫెయిల్ అయ్యి, అత్యవసరంగా విమానం దించడానికి ప్రయత్నించాడు, కానీ అది కుదరక, అతని విమానం కూలిపోయి నేలను తాకి, పేలిపోయింది.ఈ విధంగా గుడ్ మాన్ ఘోర ప్రమాదానికి గురయ్యాడు. చుట్టుప్రక్కలవారు అంబులెన్స్ కు ఫోన్ చేయగా, ఊపిరి కూడా లేని ప్రమాదస్థితిలో అతనిని ఆసుపత్రికి తరలించారఆసుపత్రికి చేరుకున్న తర్వాత వైద్యులు అతని పరిస్థితిని సమీక్షించారు. అతను చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాడు, అతని శరీరం మొత్తం పక్షవాతానికి గురైంది. ఊపిరి కూడా సరిగా తీసుకోలేక, మాట్లాడలేకపోతున్నాడు. కళ్ళరెప్పలు మాత్రం వేయగలుగుతున్నాడు అంతే. అతని వెన్నుపూస పూర్తిగా విరిగిపోయింది. యంత్రాల సహాయం ద్వారా మాత్రమే శ్వాస తీసుకోగలుగుతున్నాడు, వెంటిలేటర్ సహాయంతో మాత్రమే జీవించి ఉన్నాడుకొద్దిరోజుల చికిత్స అనంతరం గుడ్ మాన్ తనంతట తానుగా ఎప్పటికీ ఊపిరి పీల్చుకోలేడని, యంత్రం మీద మాత్రమే జీవించి ఉంటాడని, ఎప్పటికీ కదలలేడని వైద్యులు అతని కుటుంబ సభ్యులకు తెలిపారు. అతని శరీరం పూర్తిగా చచ్చుబడిపోయి, వెన్నుపూస పూర్తిగా విరిగిపోయిందిగుడ్ మాన్ మాట్లాడలేకపోయినా, కదలలేకపోయినా, వినగలడు. అతను డాక్టర్ మాటలు విని, తన పరిస్థితిని అంగీకరించడానికి పూర్తిగా నిరాకరించాడు. ఎందుకంటే అతనికి తన ఉపచేతన మనస్సు యొక్క శక్తి గురించి తెలుసు గనుకఅప్పుడు తనకు తానే ఇలా చెప్పుకున్నాడు –'నా భవిష్యత్తును డాక్టర్లు నిర్ణయించలేరు. నేను ఏమి చేయగలనో, ఏమి చేయలేనో వారు నిర్ణయించలేరుఆ రోజు నుండి సరిగ్గా మూడు నెలల తర్వాత తానే ఈ బెడ్ మీద నుండి లేచి ఈ హాస్పిటల్ నుండి బయటకి వెళ్లాలని తన మనసులో బలంగా నిర్ణయించుకున్నాడు. దాని గురించి ఆలోచించడం మొదలుపెట్టాడు. తన కాళ్ళపై తాను నడుచుకుంటూ ఆసుపత్రి నుండి బయటకు వెళ్తున్నానన్న సానుకూల ఆలోచనను అతను ఎల్లప్పుడూ తన మనస్సులో నిలుపుకునే ఉన్నాడు. అతను ఈ ఆలోచనలపై పని చేయడం ప్రారంభించాడు. ఆశ్చర్యకరంగా, కేవలం మూడు నెలల తర్వాత, గుడ్ మాన్ తన మంచం మీద నుండి లేచి, ఆసుపత్రి నుండి బయటకు తన పాదాలపై నడచి వెళ్ళాడు. ఎవరూ నమ్మలేదు సరికదా అందరూ దీనిని ఒక అద్భుతంగా అభివర్ణించారు.ఇది ఎలా సాధ్యమైందో వైద్యులెవరికీ అర్థం కాలేదునేడు ప్రతి ఒక్కరూ మోరిస్ గుడ్ మాన్ ను ఒక మిరాకిల్ మ్యాన్ ( అద్భుత వ్యక్తి ) గా పిలుస్తారు. అతను అమెరికాలో ఒక మోటివేషనల్ స్పీకర్ ( ప్రేరణాత్మక వక్త ). ప్రపంచవ్యాప్తంగా తన కథను చెబుతూ పర్యటిస్తాడు.స్వామి వివేకానంద మనందరికీ ఏదో ఒక చైతన్యపు స్థాయి ఉంటుందని తరచుగా చెబుతుంటారు. కానీ ఈ చైతన్యపు పొర చాలా పల్చగా, సన్నగా ఉంటుంది. అన్ని ఆధ్యాత్మిక సాధనల, యోగాభ్యాసాల లక్ష్యం ఏమిటంటే, మన ప్రస్తుత చైతన్యాన్ని విస్తరించడమేకానీ మన చైతన్యాన్ని ఎలా విస్తరించుకోగలంహార్ట్ ఫుల్ నెస్ అంటే ధ్యానం ద్వారా చైతన్యాన్ని విస్తరించడం, ఇంకా మన అస్తిత్వపు దివ్యీకరణ. మన చైతన్యం విస్తరిస్తున్న కొద్దీ, జీవితంలోని అన్ని అంశాలలో హృదయం నుండి మార్గదర్శకత్వం స్వయంచాలకంగా ఉంటుంది

## మిశ్రమ పంటలు పండిస్తున్న రైతు రఘురామ్ రైతులందరికీ స్ఫూర్తి.



కర్నూలు, పెన్ పవర్ డిసెంబర్ 02:ఒకటే పంట మీద ఆధారపడకుండా 3 రకాల పంటలు సాగు చేస్తూ రైతులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.మంగళవారం మద్దికెర మండల కేంద్రంలోని రైతు రఘురామ్ శనగ, కంది, వాము పంటలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ శనగ, కంది, వాము పంటలను పరిశీలిస్తూ ఎకరా కి ఎంత పెట్టుబడి పెట్టారు, విత్తనం ఎక్కడ నుండి కొనుగోలు చేశారు? ఎకరా పొలానికి ఎంత మేరకు విత్తనాలు వాడుతారు? అని కలెక్టర్ రైతును ఆరా తీశారు.. ఒకొక్క పంటకు ఎకరాకు 20 నుండి 25 వేల రూపాయల వరకు పెట్టుబడి పెడుతున్నామ ని,పంటల దిగుబడి బాగా వచ్చినట్లయితే ఎకరా మీద 15 వేల వరకు లాభం చేకూరుతుందన్నారు.. శనగలో %జీ+%11 విత్తనాలను, వేరుశనగకి కే 6 వెరైటీ విత్తనాలను సబ్సిడీ తో, కంది %వా=+% ఉచితంగా ప్రభుత్వం ఇస్తోందని రైతు తెలిపారు..ఇపుడు కొత్త రకం విత్తనాలు వచ్చాయని, వాటిని ఉచితంగా ఇచ్చేలా చూడాలని, అలాగే కంది కి ప్రొక్యూర్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికీ తీసుకొని రాగా, ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలిపారుకార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, మద్దికెర తహసిల్దార్ నాయక్, వ్యవసాయ అధికారి రవి, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీవారి సేవ 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమం ప్రారంభం

**శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు**

**టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి**

తిరుపతి పెన్ పవర్ డిసెంబర్ 2.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అన్నారమంగళవారం తిరుమలలోని సేవా సదన్%-%2లో గ్రూప్ సూపర్వైజర్ల (మాస్టర్ ట్రైనర్లు)లకు నిర్వహించిన తొలి బ్యాచ్ 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమానికి ఆయన విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పారు. దేశవిదేశాల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు సేవ చేయడంలో శ్రీవారి సేవకుల పాత్ర అత్యంత కీలకమైనది తెలిపారఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తమ తమ ప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్వైజర్లు శిక్షణ ఇచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్, ఐఐఎం%-%అహ్మదాబాద్ నిపుణులు శిక్షణ మాడ్యూల్లను రూపొందించినట్లు చెప్పారఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్, భక్తులతో నడవడిక, నాయకత్వ లక్షణాలు, టీటీడీ చరిత్ర, శ్రీవారి సేవ ప్రాముఖ్యత, పురాణాల పరిజ్ఞానం తదితర అంశాలు ఉంటాయన్నారు. దీనికోసం ఆయా అంశాల్లో నిష్ణాతుల ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారఈ శిక్షణ పొందిన గ్రూప్ సూపర్వైజర్లు తమ ప్రాంతాల్లో శ్రీవారి సేవకు నమోదు చేసుకున్న శ్రీవారి సేవకులకు సేవకు రాకమునుపే శిక్షణ అందించి వారిని భక్తులకు ఉన్నతమైన సేవలు అందించే విధంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారుఈ శిక్షణ తరగతుల సారాన్ని గ్రహించి, ఇతర సేవకులను కూడా సమర్థవంతంగా తీర్చిదిద్దాలని గ్రూప్ సూపర్వైజర్లలకు సూచించారుఈ కార్యక్రమంలో పండితులు డా. మేడసాని మోహన్, డా. దామోదర్ నాయుడు, డా. శ్రీనివాస్, టీటీడీ ఛీఫ్ వీఆర్వో డాక్టర్ టి.రవి, పీఆర్వో (%ఛీూజ%) కుమారి నీలిమ, సేవా సదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గంజాయి స్వాధీనం ఇద్దరు అరెస్ట్

పలమనేరు ౹౹:పెద్ద పంజాణి మండలం, రామాపురం గ్రామ సమీపంలోని బసాపురం క్రాస్ వద్ద గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరు నిందితులను పంజాణి పోలీసులు అరెస్టు చేశారు. పలమనేరు డీఎస్పీ ప్రభాకర్ కథనం మేరకు వివరాలిలా.... పంజాణి మండలం, శంకర్రాయల పేట కు చెందిన మస్తాన్, పుంగనూరు టౌన్ కు చెందిన శ్యామల విజయవాడలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర నుంచి 2.1కేజీల గంజాయి కొనుగోలు చేసి పంజాని మండలంలో విక్రయించేందుకు తరలిస్తుండగా పెద్దపంజాణి సీఐ పరశురాముడు, ఎస్సై మరెప్ప సిబ్బందితో కలిసి వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 31,500 ఉంటుందని అంచనా వేశారు. రిమాండ్ నిమిత్తం ముద్దాయిలను కోర్టుకు తరలించారు.అదేవిధంగా బైరెడ్డిపల్లి మండలంలో పాత గంజాయి కేసులో పరారీలో ఉన్న ఫైరోజ్ అనే వ్యక్తిని కూడా ఈరోజు ఉదయం బైరెడ్డిపల్లి మండలం జాలారిపల్లి బస్ స్టాప్ వద్ద అరెస్ట్ చేసినట్లు సీఐ పరశురాముడు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి ప్రభాకర్ పలమనేరు అర్బన్ సీఐ మురళి మోహన్, సి ఐ పరశురాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గూటికి విడుదల రజనీ...



**గుంటూరు, డిసెంబర్ 2, పెన్ పవర్:** చిలుకలూరిపేట వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి విడదల రజనీ వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర?యించుకున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన చేస్తారని అంటున్నారు. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతంలో హడావుడి చేసే ఆమె ఇటీవల రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. విడదల రజనీ గత ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అక్కడ అయితే గెలవడం కష్టమని 2019లో తాను పోటీ చేసి గెలిచిన చిలుకలూరిపేట నియోజకవర్గానికే మళ్లీ వచ్చారు. అక్కడ ఏడాదిగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ఇటీవల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి .. గుంటూరు జిల్లాలో ఇంచార్జులను మార్చాని నిర?యించుకున్నారు. రేపల్లెలో పార్టీ నేతలు ఎవరూ బలంగా లేకపోవడం, సామాజిక సమీకరణాలతో విడదల రజనీని అక్కడ పని చేసుకోవాలని సూచించారు. విడుదల రజనీ భర్త కాపు సామాజికవర్గం, ఆమె ముదిరాజ్ వర్గానికి చెందిన వారు. ఈ కారణంగా రేపల్లెలో అయితే సామాజికపరంగా కలసి వస్తుందని అక్కడకు వెళ్లి పని చేసుకోవాలని సూచించారు. రేపల్లె వైసీపీ నేత మోపిదేవి వెంకటరమణారావు టీడీపీలో చేరిపోయారు. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు. ఆయన మళ్లీ వైసీపీలోకి వచ్చే అవకాశం లేదు. అలాగే గత ఎన్నికల్లో వైసీపీ త రపున పోటీ చేసిన మాజీ మంత్రి ఈపూరి సీతారావమ్మ కుమారుడు ఈపూరి గణేష్ సమర్థంగా పని చేయడం లేదని ఆయన వల్ల కాదని వైసీపీ అధినాయకత్వం క్లారిటీకి వచ్చింది. అందుకే మార్చాలని నిర?యించుకుంది.కానీ టీడీపీకి కంచుకోట లాంటి రేపల్లే నియోజవకర్గానికి వెళ్లి తాను మరోసారి రాజకీయంగా బలవడానికి సిద్ధంగా లేనని విడదల రజనీ చెబుతున్నట్లుగా తెలుస్తోంది. చిలుకలూరిపేట నియోజవకర్గంలోనే ఇంచార్జ్ గా కొనసాగిస్తే తాను పార్టీలో ఉంటానని మరోసారి మార్చాలని అనుకుంటే తాను పార్టీ మారిపోతానని ఆమె పార్టీ ముఖ్యులకు సంకేతాలు పంపారు. అయితే పార్టీ నుంచి ఆమెకు ఇంకా సానుకూల స్పందన లేదు. అందుకే ఆమె పార్టీ మారిపోతారన్న లీకులు వస్తున్నాయని చెబుతున్నారు. ఒక వేళ జగన్.. మనసు మార్చుకుని చిలుకలూరిపేట ఇంచార్జ్ గానే కొనసాగాలని ఆఫర్ ఇస్తే.. విడదల రజనీ పార్టీ మారే అవకాశాలు లేవని చెబుతున్నారు. జనసేన, బీజేపీతో .. విడదల రజనీ వర్గీయులు ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లుగా తెలుస్తోంది.

# పార్లమెంట్ లో రామ్మోహననాయుడు వర్సెస్ మిధున్ రెడ్డి

**విజయవాడ, డిసెంబర్ 2, పెన్ పవర్:** అధికారంలో ఉంటే ఏది పడితే అది మాట్లాడితే చెల్లుబాటు అవుతుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదే రివర్స్ అవుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికిఅటువంటి పరిస్థితి ఎదురయింది. ఈరోజు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఏపీలో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడారు. తన సొంత నియోజకవర్గంలో తనకు ఎదురైన పరిణామాలను వివరించారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదని.. ప్రత్యర్థులపై కేసులు, అరెస్టులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో కేంద్రమంత్రికి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీటైన సమాధానం చెప్పారు. జగన్మోహన్ రెడ్డి వైఖరి పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు ఒక్కసారిగా విరుచుకు పడుతుంటే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సైలెంట్ కావాల్సి వచ్చింది. అయితే ఇదే మిథున్ రెడ్డి ఓ ఐదేళ్ల కిందట రామ్మోహన్ నాయుడు విషయంలో వ్యవహరించిన తీరు ఇప్పుడు చర్చకు వస్తోంది. నిండు సభలో సాటి తెలుగు ఎంపీ అని చూడకుండా.. కూర్చోరా భాయ్ నువ్వు మాట్లాడింది చాలు అంటూ ఎగతాళి చేస్తూ మాట్లాడారు. సీన్ కట్ చేస్తే సరిగ్గా ఐదేళ్ల తర్వాత చిన్న వయసులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు ఉండగా%ా% అప్పటికి ఇప్పటికీ అదే ఎంపి స్థానంలో ఉన్నారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల్లో సైతం ఆ పార్టీ జైత్రయాత్ర కొనసాగింది. 25 పార్లమెంట్ స్థానాలకు గాను 22 చోట్ల గెలిచింది ఆ పార్టీ. తెలుగుదేశం పార్టీ కేవలం మూడు స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. శ్రీకాకుళం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు నుంచి గల్లా జయదేవ్, విజయవాడ నుంచి కేశినేని నాని మాత్రమే తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచారు. అయితే సభలో ముగ్గురు టిడిపి ఎంపీలు ఉన్న గట్టిగానే వాయిస్ వినిపించేవారు. ముఖ్యంగా శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక వాగ్దాటితో పార్లమెంటులో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు అధికారపక్షం తో పాటు విపక్షాలు సైతం ఆసక్తిగా గమనించేవి. చివరకు ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఆశ్చర్యంగా చూసేవారు. ఒక విధంగా చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు పనితీరును గుర్తించి చిన్న వయసులోనే పౌర విమానయాన లాంటి పెద్ద శాఖను అప్పగించారు. ఒక విధంగా చెప్పాలంటే రామ్మోహన్ నాయుడు గుర్తింపు వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రచ్చగొట్టే ధోరణి ఉంది. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ఐదేళ్ల కాలంలో బాగానే ఎండగట్టారు రామ్మోహన్ నాయుడు.రామ్మోహన్ నాయుడు మూడుసార్లు ఎంపీగా గెలిచారు. అదే సమయంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సైతం రాజంపేట నుంచి వరుసగా హ్యాట్రిక్ విజయం సాధించారు. అయితే రామ్మోహన్ నాయుడుకు క్లీన్ ఇమేజ్ ఉంది. ఆయనను ఓడించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం అంటూ లేదు. అయితే రామ్మోహన్ నాయుడు ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఈరోజు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అయితే ఏపీలో అరాచకాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పగా.. సభలో ఉన్న పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గట్టిగానే బదులు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి ఆస్తులు, వివాదాలు, కేసులు, పాలన, ప్రత్యర్థులను వెంటాడిన తీరు, ఏపీ ఏ విధంగా నష్టపోయింది అనే అంశాలను గుక్క తిప్పుకోకుండా చెప్పగలిగారు రామ్మోహన్ నాయుడు. దీంతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మౌనంగా ఉండి పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రామ్మోహన్ నాయుడు విషయంలో గతంలో వ్యవహరించిన వీడియోను ఎక్కువ మంది వైరల్ చేస్తున్నారు. నాటి మిథున్ రెడ్డి ప్రవర్తనకు ఇప్పుడు దీటైన సమాధానం చెప్పారంటూ రామ్మోహన్ నాయుడుకు అభినందనలు వెలువెత్తుతున్నాయి.

# బంగారం ధరలకు రెక్కలు

**ముంబై, డిసెంబర్ 2, పెన్ పవర్:** బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ధరలకు ఎక్కడా బ్రేక్ అనేది పడటం లేదు. రోజూ ఎంతకొంత పెరుగుతూనే సరికొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలతో రేట్లు పెరుగుతూ గోల్డ్ ప్రియులను షాక్‌కు గురి చేస్తున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా అదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దాదాపు తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. సామాన్య, మధ్యతరగతి జనం షాపుల వద్దకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. దీంతో పెళ్లిళ్ల సీజన్ల సమయంలో కూడా బంగారం షాపులు వెలవెలపోయి దర్శనమిస్తున్నాయి. కస్టమర్లు రాకపోవడంతో బంగారం షాపులకు కూడా డిమాండ్ ఉండటం లేదనే చెప్పుకోవాలి.ఈ క్రమంలో బంగారం ధరలపై మరో షాకింగ్ న్యూస్ వచ్చింది. మరికొన్ని వారాల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆరు నుంచి ఏడు వారాల తర్వాత బంగారం ధరలు మరింత చేయనున్నాయని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత వారం బంగారం ధరలు 3 శాతం పెరిగాయి. ఈ వారం సరికొత్త రికార్డును స ృష్టించే అవకాశముందని చెబుతున్నారు. పది గ్రాములకు రూ.5 వేల వరకు పెరగొచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇండియాలో పెళ్లిళ్ల సీజన్‌తో పాటు %ఖూ% సెంట్రల్ బ్యాంక్ త్వరలో వడ్డీ రేటును తగ్గించే అవకాశముంది. ఇక రష్యా, నాటో, ఉక్రెయిన్ మధ్య వివాదం ముదురుతోంది. ఈ కారణాలు బంగారం ధరల పెరుగుదలకు దారితీయవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.ఈ సంవత్సరంలో బంగారం ధరలు 60 శాతం పెరిగాయి. అక్టోబర్ 17న దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది.ఈ వారంలో మరింత గరిష్ట స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని బిజినెస్ వర్గాలు అంచనా కడుతున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే బంగారం ప్రియులకు షాక్‌గా చెప్పుకోవచ్చు.


# వైకుంఠ దర్శనానికి 24 లక్షల మంది దరఖాస్తులు



**తిరుమల, డిసెంబర్ 2, పెన్ పవర్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమలలో డిసెంబర్ 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకూ వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ద్వార దర్శనాలకు సంబంధించిన టోకెన్లను ఈ డిప్ ద్వారా కేటాయిస్తున్నారు. మొదటి మూడు రోజుల టోకెన్లను ఈ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ డిప్ రిజిస్ట్రేషన్ కోసం భారీ స్పందన వచ్చింది. ఏకంగా 24 లక్షల మంది వైకుంఠ ద్వార దర్శనాలకు నమోదు చేసుకున్నారు.తిరుమల వైకుంఠ ద్వార దర్శనాల కోసం భారీగా డిమాండ్ వచ్చింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని డిసెంబర్ 30వ తేదీ నుంచి పది రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలను కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అయితే భక్తుల డిమాండ్‌ను ద ృష్టిలో పెట్టుకుని మొదటి మూడు రోజులకు సంబంధించిన వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లను తిరుమల తిరుపతి దేవస్థానం ఈ డిప్ ద్వారా కేటాయించనుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించగా.. ఈ-డిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు సోమవారం సాయంత్రంతో ముగిసింది. డిసెంబర్ 30,31, జనవరి ఒకటో తేదీకి సంబంధించి మొత్తం లక్షా 80 వేల వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు అందుబాటులో ఉన్నాయి.అయితే1.80 లక్షల టోకెన్ల కోసం ఏకంగా 24 లక్షల మందికిపైగా భక్తులు ఈ-డిప్ ద్వారా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ విషయాన్ని టీటీడీ ప్రకటించింది. డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి పర్వదినం కావటం.. ఆ మరుసటి రోజైన డిసెంబర్ 31 ద్వాదశి, జనవరి 1 నూతన సంవత్సరం కావటంతో భక్తులు భారీగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మూడు రోజులకు గానూ 9.6 లక్షల రిజిస్ట్రేషన్ల ద్వారా 24,05,237 మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనాల కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ డిప్ లాటరీని డిసెంబరు 2న తీయనున్నారు. ఇందులో ఎంపికైన భక్తులకు టీటీడీ టోకెన్లు కేటాయించనుంది.మొదటి మూడు రోజుల తర్వాత మిగిలిన ఏడు రోజులు శ్రీవారి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. అలాగే 300 రూపాయల దర్శనం టోకెన్లు రోజుకు 15 వేల చొప్పున జారీ చేయనున్నారు. శ్రీవాణి టికెట్లను కూడా రోజుకు వేయి చొప్పున కేటాయిస్తారు. డిసెంబర్ ఐదో తేదీన వీటిని ప్రత్యేకంగా టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అలాగే తిరుపతి స్థానికులకు కూడా శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 6, 7,8వ తేదీలలో ఆఖరి మూడు రోజులు రోజుకు 5వేల టోకెన్లు చొప్పున స్థానికులకు కేటాయిస్తారు. ఈ టికెట్లను డిసెంబర్ 10న విడుదల చేస్తారు. వైకుంఠ ద్వారా దర్శనాల నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.మరోవైపు తిరుమల తరహాలోనే టీటీడీ పరిధిలోని ఇతర ఆలయాలలోనూ భక్తులకు నిత్యాన్నదానం అమలు చేయనున్నారు. భక్తులకు అన్నప్రసాదాలను రుచిగా, శుచిగా, నాణ్యంగా అందించాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం అధికారులతో సమీక్షించిన టీటీడీ ఈవో.. పలు అంశాలపై చర్చించారు. టీటీడీ ఆలయాలలో అన్నప్రసాదాల పంపిణీ నేపథ్యంలో.. అన్నప్రసాదాల తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. టీటీడీ ఆలయాలలో ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాల వివరాలతో రోజువారీ నివేదిక రూపొందించాలన్నారు. టీటీడీలోఅన్య మతస్తులు ఉంటే వారిని గుర్తించాలని.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై నివేదిక తయారు చేయాలని టీటీడీ ఈవో అధికారులను ఆదేశించారు.

# విశాఖపట్నంలో కొత్తగా నాలుగు రోడ్లు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు దూసుకెళ్లొచ్చు..

**విశాఖపట్టణం, డిసెంబర్ 2, పెన్ పవర్:** విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ఏడు కీలక రహదారులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ద ృష్టి సారించడంతో, ఈ ప్రాజెక్టులను త్వరగా అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. అటవీ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. టీడీఆర్‌ల ప్రక్రియను వేగవంతం చేస్తూ, విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చేలోపే.. ఈ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. నేరెళ్లవలస-తాళ్లవలస, వేపగుంట-పినగాడి, అడవివరం-శొంఠ్యాం, బోయపాలెం-కాపులుప్పాడ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని విమానాశ్రయ అధికారులు సూచించారని పేపర్కొన్నారు. అడవివరం-శొంఠ్యాం రోడ్డు నిర్మాణంలో అటవీశాఖకు చెందిన భూములున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి కలెక్టర్‌తో సంప్రదింపులు జరుపుతారు. గుత్తేదారులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే, జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి రోడ్డు పనులను పర్యవేక్షించడానికి ఒక ఏఈని బాధ్యుడిగా నియమిస్తారు. టీడీఆర్‌లను అందించే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక ప్రత్యేక బ ృందం పనిచేస్తుంది.విశాఖపట్నం చుట్టుపక్కల 8 జిల్లాలను అభివ ృద్ధి చేయడానికి విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది. వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఈ అథారిటీకి డిప్యూటీ సీఈవోగా వ్యవహరిస్తారు. వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలోనే ఈ అభివ ృద్ధి ప్రణాళికలు అమలు చేస్తా. కేంద్రం నుంచి వచ్చే నిధులతో అనేక ప్రాజెక్టులు ప్రారంభించనున్నారు. ఈ అభివ ృద్ధిలో భాగంగా, ఎంఐజీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర?యించారు. డబ్బులు చెల్లించిన 48 గంటల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ప్లాట్‌ను అప్పగించేలా చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం తాత్కాలికంగా వీఎంఆర్‌డీఏలో రిజిస్ట్రేషన్ డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నారు.సవరించిన మాస్టర్‌ప్లాన్ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే 3,500 అభ్యర్థనలపై నిర?యాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిర?యాలను వచ్చే నెల మొదటి వారంలో సాంకేతిక కమిటీకి అందజేస్తారు. ఆ కమిటీ పరిశీలించి, ఆమోదించిన వాటిపై మళ్లీ ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరిస్తారు. అలాగే, ఈ నెల 29న జరిగే బోర్డు సమావేశంలో కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులపై చర్చించి నిర?యాలు తీసుకుంటారు. ఈ ప్రాజెక్టులలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో (పీపీపీ) చేపట్టేవి కూడా ఉన్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చే ఏడాదికి



అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. ఆలోగా విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రహదారుల్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

### డబుల్ డెక్కర్ బస్సులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం వచ్చే పర్యాటకులు, అతిథుల కోసం కీలక నిర?యం తీసుకుంది. ప్రస్తుతం ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు నడుస్తున్న ఈ డబుల్‌డెక్కర్ బస్సులను సింహాచలం వైపు నడిపేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మార్పు వెనుక ప్రధాన కారణం, ప్రస్తుతం ఉన్న మార్గంలో బస్సులకు ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడమే. పర్యాటకులను ఎక్కువగా ఆకట్టుకుని, బస్సుల వినియోగాన్ని, తద్వారా ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నారు. ఈ కొత్త మార్పులో భాగంగా, అధికారులు శనివారం ఒక ట్రయల్‌రన్‌ను విజయవంతంగా నిర్వహించారు.విశాఖ వ్యాలీ మార్గం గుండా జాతీయ రహదారిపై హనుమంతువాక, అడవివరం ప్రాంతాల మీదుగా సింహాచలం వరకు ప్రయాణించి, తిరిగి బీచ్‌రోడ్డుకు చేరుకుంది. ఈ విషయాన్ని సిబ్బంది తెలిపారు. నెల రోజుల క్రితం, ఓపెన్‌టాప్ డబుల్‌డెక్కర్ బస్సును అందుబాటులోకి తెచ్చినప్పుడే, ఈ రెండు బస్సులను ఆర్కేబీచ్, తొట్లకొండ ప్రదేశాల నుంచి బీచ్‌రోడ్డు మీదుగా సింహాచలం వరకు నడిపే ఆలోచన ఉందని అధికారులు అప్పట్లోనే తెలిపారు. ఇప్పుడు ఆ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో పర్యాటకులకు కొత్త అనుభూతిని అందించేందుకు ప్రభుత్వం 'హాఫ్ ఆన్ హాఫ్ ఆఫ్' పేరుతో రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రవేశపెట్టింది. ఆగస్టులో ప్రారంభమైన ఈ బస్సులు ఆర్కే బీచ్ నుండి తొట్లకొండ వరకు నడుస్తున్నాయి. ఈ బస్సులో మొత్తం 11 స్టాపులలో ఆగుతూ పర్యాటక ప్రదేశాలను చూసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఎత్తైన డబుల్ డెక్కర్ బస్సు పైనుండి నగరాన్ని, సముద్రాన్ని వీక్షించడం ఒక అదుతేమైన అనుభూతినిస్తుంది.విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ బస్సుల్లో పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.100 టికెట్ ధరతో (జీఎస్టీ అదనం). ఈ బస్సుల ద్వారా రోజుకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఆదాయం వస్తోందని చెబుతున్నారు. ప్రారంభంలో రోజుకు రూ.2వేల నుంచి రూ.3వేల ఆదాయం మాత్రమే వచ్చేది.. తర్వాత పర్యాటకుల ఆదరణ పెరిగింది. ఈ డబుల్ డెక్కర్ బస్సులు విశాఖలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన ఆర్‌కే బీచ్, టీయూ 142, కురుసురా మ్యూజియం, కైలాసగిరి, విశాఖ మ్యూజియం, ఇస్కాన్ టెంపుల్, రుషికొండ వేంకటేశ్వరస్వామి దేవాలయం, తెన్నేటి పార్కు, తొట్లకొండ మార్గంలో ప్రయాణిస్తాయి. కొన్ని సంస్థలు ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సులను మొత్తంగా బుక్ చేసుకుంటున్నాయి. మొత్తం మీద విశాఖపట్నంలో నడుస్తున్న డబుల్ డెక్కర్ బస్సుల్ని సింహాచలం వరకు పొడిగించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

# చంద్రబాబుపై కేసులు క్లోజ్

**విజయవాడ, డిసెంబర్ 2, పెన్ పవర్:**
వైఎస్ జగన్ హయాంలో చంద్రబాబుపై పెట్టిన మరో కేసు కోర్టులో తెలిపింది. లిక్కర్ పాలసీ అక్రమాల కేసులో దర్యాప్తు పూర్తయినట్లుగా సీఐడీ కోర్టుకు తెలిపింది. అక్రమాలు జరిగినట్లుగా ఆధారాలేమీ లేకపోవడంతో కేసును క్లోజ్ చేస్తూ కోర్టు నిర?యం తీసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2023 అక్టోబర్ 30న ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు జరిగాయని సీఐడీ కేసు నమోదు చేసింది. 2014-19 మధ్య ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు, డిస్టిలరీలకు అర్హత లేకపోయినా లైసెన్సులు ఇవ్వడం, కొంతమంది సప్లయర్లకు ప్రయోజనాలు కల్పించారని కేసులు నమోదు చేశారు. సీఎంగా ఉన్న సమయంలో మద్యం తయారీ కంపెనీలకు అనుమతుల విషయంలో చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సీఐడీ అభియోగాలు మోపింది. పీసీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా చంద్రబాబు సర్కార్ వ్యవహరించిందని ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ మేరకు ఏపీ బేవరేజేస్ ఎండీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు
ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1 గా సుధాకర్, ఏ2 కొల్లు రవీంద్, ఏ3 చంద్రబాబు పేర్లను ఏపీ సీఐడీ నమోదు చేసింది. వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చినప్పటికీ 2023లో రెండు బేవరేజీలు, మూడు డిస్టిలరీలకు లబ్ది చేకూర్చేందుకు మద్యం పాలసీని మార్చారని అప్పటి ఏబీ బేవరేజెస్ ఎండీ ఫిర్యాదు చేశారు. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం కలిగేలా 2012 ఎక్సైజ్ పాలసీని మార్చారని .. 2015లో కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకు వచ్చిన ప్రభుత్వానికి పన్నులు రాకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంస్థ ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. అయితే అప్పటి , ఇప్పటికి బేవరేజెస్ ఎండీలు.. ఎలాంటి అవకతవకలు జరగలేదని.. ఆధారాల్లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆధారాలు లేని విషయాన్ని సీఐడీ కోర్టుకు తెలిపింది. దాంతో కోర్టు మూసివేసింది.ఇటీవలే చంద్రబాబుపై గత ప్రభుత్వం పెట్టిన ఫైబర్‌నెట్ కేసును కూడా కోర్టు మూసివేసింది. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, సంస్థకు ఎటువంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని సీఐడీ దర్యాప్తులో తేలింది. ఈ కేసుకు సంబంధించి ఫైబర్‌నెట్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. మధుసూదన రెడ్డి, ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ ఏసీబీ కోర్టుకు హాజరయ్యి.. సీఐడీ సమర్పించిన తుది నివేదికతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, కేసు మూసివేతకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు లిఖితపూర్వకంగా, మౌఖికంగా కోర్టుకు తెలిపారు. దాంతో కేసును కోర్టు మూసివేసింది.

## హార్దిక్ రూటే సపరేటు: గ్రౌండ్‌లో సెక్యూరిటీని ఆపి అభిమానికి సెల్ఫీ ఇచ్చిన పాండ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఏం చేసినా అతని స్టయిలే వేరు. సహచర ప్లేయర్లకు భిన్నంగా ప్రవర్తిస్తూ తనదైన మార్క్ చూపిస్తాడు. ప్రస్తుతం అలాంటి సంఘటనే ఒకటి జరిగింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హార్దిక్ చేసిన ఒక పని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మంగళవారం (డిసెంబర్ 2) హైదరాబాద్ వేదికగా రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో పంజాబ్, బరోడా మధ్య మ్యాచ్ జరిగింది. రెండు జట్లలో స్టార్ ఆటగాళ్లు ఉండడంతో ఈ మ్యాచ్ చూడడానికి ఫ్యాన్స్ ఎక్కువ మంది వచ్చారు. దాదాపు మూడు నెలల తర్వాత టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య క్రికెట్ లో అడుగుపెట్టాడు. పాండ్య ఆట చూడడానికి అభిమానాలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పాండ్య బౌలింగ్ చేస్తున్నప్పుడు ఒక అభిమాని సెక్యూరిటీని దాటుకొని గ్రౌండ్ లోకి వచ్చాడు. సెక్యూరిటీ అతడిని చూసి వేగంగా గ్రౌండ్ లోకి వచ్చారు. ఆ యువ అభిమానిని గ్రౌండ్ లో నుంచి బయటకు పంపే ప్రయత్నం చేశారు. ఈ దశలో హార్దిక్ పాండ్య తన గొప్పతనాన్ని చాటుకున్నాడు. సెక్యూరిటీని ఆపి మరీ అభిమానికి సెల్ఫీ ఇచ్చి హైలెట్ గా మారాడు. సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆ అభిమాని సంతోషంగా గ్రౌండ్ లో నుంచి వెళ్ళిపోయాడు. ఈ మ్యాచ్ లో పాండ్య

బౌలింగ్ లో ఘోరంగా విఫలమయ్యాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 52 పరుగులు సమర్పించుకున్నాడు. సౌతాఫ్రికాతో జరగబోయే టీ20 సిరీస్ ముందు పాండ్య పేలవ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. బౌలింగ్ లో విఫలమైన బ్యాటింగ్ లో అదరగొట్టాడు. నాలుగో స్థానంలో బరిలోకి దిగి 42 బంతుల్లోనే 77 పరుగులు చేశాడు. పాండ్య ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 4 సిక్సర్లున్నాయి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే పాండ్య బ్యాటింగ్ లో దుమ్ములేపడంతో బరోడా 223 పరుగుల లక్ష్యాన్ని మరో ఐడి బంతుల్లో ఉండగానే ఛేజ్ చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## మహారాష్ట్రపై 14 ఏళ్ళ కుర్రాడు విధ్వంసం.. సెంచరీతో సూర్యవంశీ ఆల్‌టైం రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** వైభవ్ సూర్యవంశీకి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఐపీఎల్ లో 35 బంతుల్లో సెంచరీ చేసి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచిన సూర్యవంశీ.. ఆ తర్వాత కూడా అస్సలు తగ్గేదే లేదంటూ చెలరేగిపోతున్నాడు. ఈ 14 ఏళ్ళ కుర్రాడు టోర్నీ ఏదైనా.. వేదిక ఎక్కడైనా.. ప్రత్యర్థి ఎవరైనా సంబంధం లేకుండా పరుగుల వరద పారిస్తున్నాడు. ఇటీవలే అండర్ -19 రైజింగ్ స్టార్స్ టోర్నీలో ఆసియా కప్‌లో యుఎఇపై 42 బంతుల్లో 144 పరుగులు చేసిన వైభవ్.. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్ లో జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో శతకంతో మెరిశాడు.

మంగళవారం (డిసెంబర్ 2) మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్ లో 58 బంతుల్లో సెంచరీ చేసి సత్తా చాటాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీ చేసిన అత్యంత చిన్న వయస్కుడిగా నిలిచాడు. ఆరంభంలో తమ జట్టు రెండు వికెట్లు కోల్పోవడంతో ఆచితూచి ఆడిన వైభవ్.. ఆ తర్వాత బౌండరీల వర్షం కురిపించాడు. జట్టును ఒంటి చేత్తో ముందుకు తీసుకెళ్లాడు. 58 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. ఓవరాల్ గా 61 బంతుల్లో 108 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సూర్యవంశీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 7 సిక్సర్లున్నాయి. జట్టు స్కోర్ లో 70 శాతం ఈ టీనేజ్ కుర్రాడి రన్స్ ఉండడం విశేషం. ఈ టోర్నీలో తొలి మూడు మ్యాచ్ ల్లో సూర్యవంశీ విఫలమయ్యాడు. వరుసగా మూడు మ్యాచ్ ల్లో 14, 13, 5 పరుగులు చేసి నిరాశపరిచాడు. మహారాష్ట్రపై మాత్రం జూలు విదిల్చాడు. చాలా పరిణితిగా బ్యాటింగ్ చేసి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఈ మ్యాచ్ లో సెంచరీ చేసినా వైభవ్ తన జట్టును గెలిపించుకోలేకపోయాడు. మొదట బ్యాటింగ్ చేసిన బీహార్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. సూర్యవంశీ మాత్రమే సెంచరీతో రాణించగా.. మిగిలిన వారు విఫలమయ్యారు. లక్ష్య ఛేదనలో మహారాష్ట్ర 19.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసి గెలిచింది. కెప్టెన్ పృథ్వీ షా 30 బంతుల్లోనే 11 ఫోర్లు, సిక్సర్ తో 66 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

## సౌతాఫ్రికాతో రెండో వన్డే.. ఒక మార్పుతో టీమిండియా ప్లేయింగ్ 11!



**హైదరాబాద్ పెన్ పవర్:** తొలి వన్డేలో సౌతాఫ్రికాపై గెలిచి ఊపు మీదున్న టీమిండియా రెండో వన్డేకు సిద్ధమవుతోంది. బుధవారం (డిసెంబర్ 3) రాయ్‌పూర్ వేదికగా షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరగనున్న మ్యాచ్ లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. జట్టు పటిష్టంగా ఉండడం.. సొంతగడ్డపై ఆడుతుండడంతో రెండో వన్డేలో టీమిండియా హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. మూడు వన్డేల సిరీస్ లో భాగంగా తొలి వన్డేలో ఇండియా గెలిచి సిరీస్ లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డేలోనూ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని రాహుల్ సేన భావిస్తుంటే.. మరోవైపు సఫారీలు ఈ మ్యాచ్ లో భారత్ కు షాక్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 విషయానికి వస్తే ఓపెనర్లుగా యశస్వి జైశ్వాల్ తో పాటు రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నారు. తొలి వన్డేలో జైశ్వాల్ విఫలమైనా అతనికి మరో అవకాశం లభించనుంది. మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి కోహ్లీ సిద్ధంగా ఉన్నాడు. నాలుగో స్థానంలో గైక్వాడ్ బ్యాటింగ్ చేస్తాడా.. లేకపోతే అతని స్థానంలో పంత్ లేదా తిలక్ వర్మలో ఎవరైనా జట్టులోకి వస్తారేమో చూడాలి. గైక్వాడ్ కు నాలుగో స్థానంలో మరో ఛాన్స్ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐదో స్థానంలో వాషింగ్ టన్ సుందర్ పై వేటు పడొచ్చు.జట్టులో కుల్దీప్ యాదవ్, జడేజా రూపంలో స్పిన్నర్లు ఉండడంతో సుందర్ స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ కు ఛాన్స్ దక్కొచ్చు. ఆస్ట్రేలియాతో తొలి వన్డే ఆడిన తర్వాత నితీష్ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. ప్రస్తుతం ఫిట్ గా ఉండడంతో సుందర్ స్థానంలో ఛాన్స్ ఇచ్చే ఆలోచనలో జట్టు యాజమాన్యం ఉన్నట్టు సమాచారం. ఒకవేళ సుందర్ ను జట్టులో ఉంచితే నితీష్ కోసం ప్రసిద్ కృష్ణపై వేటు పడే అవకాశాలున్నాయి. తొలి వన్డేలో ప్రసిద్ బౌలింగ్ లో పెద్దగా రాణించలేదు. ఆరో స్థానంలో కెప్టెన్ కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చేస్తాడు. ఏడో స్థానంలో జడేజా.. 8 వ స్థానంలో హర్షిత్ రానా బరిలోకి దిగుతారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ గా కుల్దీప్ యాదవ్ ఎలాగో జట్టులో ఉంటాడు. ఫాస్ట్ బౌలర్ గా అర్షదీప్ సింగ్ జట్టులో కొనసాగనున్నాడు. ప్లేయింగ్ 11లో నితీష్ కునార్ రెడ్డిని తీసుకొస్తే సుందర్ లేదా ప్రసిద్ లలో ఒకరిపై వేటు పడడం ఖాయం. ఒకవేళ గెలిచిన జట్టులో మార్పులు చేయకుంటే మాత్రమే తొలి వన్డేలో ఆడిన జట్టునే చూడొచ్చు.

**సౌతాఫ్రికాతో రెండో వన్డేకు టీమిండియా ప్లేయింగ్ 11 (అంచనా):**
రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, నితీష్ కుమార్ రెడ్డి, కేఎల్ రాహుల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్ష దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ

# వాళ్లిద్దరు క్యాట్ కోసం సీరియస్ ప్రయత్నాలా?

విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇదీ పక్కా గురూజీ మార్క్ ఎంటర్ టైనర్. వెంకటేష్ ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని రాసుకున్న కథ. సినిమాలో వెంకీ పాత్ర పేరు వెంకటరమణ అంటూ ఇప్పటికే ప్రచారంలో ఉంది. అదే నిజమైతే వెంకటరమణ పాత్రలో హాస్యం పతాక స్థాయిలోనే ఉంటుంది. ఇందులో హీరోయిన్ గా కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఎంపిక చేసారు. ఇంకా వెంకటేష్ షూట్ లో జాయిన్ కాలేదు. చిరంజీవి హీరోగా నటిస్తోన్న %-%మనశంకర వరప్రసాద్ గారు%-% లో వెంకీ ఓ కీలక పాత్ర పోషించడంతో? ఆ సినిమా షూటింగ్ లోబిజీగా ఉన్నారు.


**మల్లీశ్వరితో సక్సెస్ ఫుల్ కాంబినేషన్:**
ఆ షూట్ ముగిసిన అనంతరం త్రివిక్రమ్ సినిమా షూట్ లో పాల్గొంటారు. ఈనేపథ్యంలో తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటి కత్రినా కైఫ్ ను కూడా భాగం చేయాలని గురూజీ ప్లాన్ చేస్తున్నాడుట. వెంకటేష్-కత్రినా కాంబినేషన్ తెరపై కనిపిస్తే బాగుంటుందని త్రివిక్రమ్ సీరియస్ గానే ఉన్నట్లు లీకులదుతున్నాయి. అందుకు కారణం లేకపోలేదు. వెంకటేష్ హీరోగా నటించిన



%-%మల్లీశ్వరి%-% తోనే కత్రినా కైఫ్ హీరోయిన్ గా టాలీవుడ్ కి పరిచయమైంది. నటిగా ఆమె ప్రయాణం మొదలైంది ఈ చిత్రంతోనే.

**పాపులర్ అయిన నటి కావడంతోనే:**
ఆ సినిమాలో ఇద్దరి కాంబినేషన్ లో వచ్చిన సన్నివేశాలు ఎంత గొప్పగా పండాయో తెలిసిందే. రెండు పాత్రలు పర్ఫెక్ట్ టైమింగ్ తో ఆకట్టుకుంటాయి. ఆ సినిమాకు డైలాగులు రాసింది గురూజీనే. ఈ నేపథ్యంలో తాజా సినిమాలో క్యాట్ తో ఓ రోల్ చేయిస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె ఒప్పుకుంటే మార్కెట్ పరంగానూ కలిసొస్తుంది. ఇండియాలో ఇప్పుడామె ఫేమస్ హీరోయిన్. ఆమెకంటూ ప్రత్యేకమైన ప్యాన్ బేస్ ఉంది. బాలీవుడ్ లో బాగా పాపులర్ అయిన నటి. ఆమె బ్రాండ్ తో సినిమాను ఆడించగల సత్తా ఉన్న నటి.

**గెస్ట్ రోల్ ఆఫర్ చేస్తున్నారా?**
ఇవన్నీ విశ్లేషించే గురూజీ కీలక పాత్ర కుదరని పక్షంలో కనీసం గెస్ట్ రోల్ కైనా ఒప్పించాలని ప్లాన్ చేస్తున్నారుట. మరి ఈ ప్లాన్ వర్కౌట్ అవుతుందా? లేదా? అన్నది చూడాలి. వాస్తవానికి - మల్లీశ్వరి - తర్వాత చాలా మంది దర్శక, నిర్మాతలు తెలుగు సినిమా ఆఫర్లు కల్పించారు. కానీ కత్రినా కైఫ్ బాలీవుడ్ పై దృష్టి పెట్టి తెలుగు సినిమాను లైట్ తీసుకుంది. కానీ తెలుగు సినిమా పాన్ ఇండియాని ఎల్తోన్న నేపథ్యంలో అక్కడ నటులంతా ఇటువైపు చూస్తున్నారు. మరి జాబితాలో క్యాట్ ఉందా? లేదా? అన్నది ఈ సన్నివేశంతో తేలిపోతుంది.



'దేఖో జరా దేఖో' అంటున్న అదితి పోహంకర్

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965